సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



గురువారం | 17 అక్టోబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 316

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం పౌరణమి సా.5.23, రేవతి సా.5.40, వర్జ్యం ఉ.6.31 నుంచి 8.00 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.36 వరకు తిరిగి మ.2.29 నుంచి 3.15 వరకు

## దేశ వ్యాప్తంగా బీజేపీ
# సభ్యత్వ నమోదు

### ప్రథమ క్రియాశీల సభ్యుడిగా నరేంద్ర మోడీ

- దేశ వ్యాప్తంగా యాక్టివ్ మెంబర్‌షిప్ క్యాంపెయిన్ ● తొలిరోజే 47 లక్షల మంది సభ్యత్వ నమోదు ● యూపీ, ఎంపీలలో కోటి మంది చొప్పున సభ్యులు
- ప్రజాస్వామ్య ప్రక్రియలను అనుసరించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది
- ప్రధాని నరేంద్ర మోడీ

భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. మొదటి క్రియాశీల సభ్యునిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ఎన్డీయే కూటమి.. అధికారంలోకి వచ్చింది. దీంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చింది.



6లో

## ఉద్యోగులకు మోడీ దీపావళి గిఫ్ట్

- 48 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు.. 67 లక్షల మంది పెన్షనర్లకు డీఏ పెంపు ● 50 శాతం నుంచి 53 శాతానికి పెరిగిన డీఏ రేటు
- పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

వివరాలు-6లో



## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్న ఆటో, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్ స్టాక్స్ ● 318 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- బీఎస్ఈలో లాభాల్లో ముగిసిన 2,030 షేర్లు

## రైతులకు కేంద్రం శుభవార్త

- రబీలో ఆరు పంటల కనీస మద్దతు ధర పెంపు ● యూరియేతర ఎరువుల సబ్సిడీకి కేంద్రం ఆమోదం ● గోధుమ సహా 6 పంటలకు పెరిగిన మద్దతు ధర ● కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా 3శాతం డీఏ పెంపునకు ఆమోదం తెలిపింది. అలాగే, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్-యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హైదరాబాద్ నగర
# విస్తరణకు చర్యలు

- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణ రంగం విస్తరిస్తుంది
- బిల్డర్ల సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం ● బిల్డర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు
- హైదరాబాద్ నగర అభివృద్ధికి పది వేల కోట్లు కేటాయించాము
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



3లో

## ఆంధ్రకు వెళ్లాల్సిందే



7లో

- కిం కర్తవ్యం.. నేడు ఏపీకి ఆమ్రపాలి ● అక్కడ రిపోర్ట్ చేసే అవకాశం ● ఇన్‌చార్జ్ కమిషనర్‌గా సర్ఫరాజ్? ● ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు అంగీకరిస్తే తిరిగి వచ్చే అవకాశం ● లేని పక్షంలో బల్దియాకు కొత్త బాస్
- ఏపీ కేడర్‌గా ఉన్నా.. గతంలో తెలంగాణలోనే సోమేష్

## స్టెరిలైట్‌లో టీ ఫైబర్ ఎంవోయూ


- మూడు రోజులపాటు జరిగే సదస్సులో 190 దేశాల ప్రతినిధులు ● 3000 మంది పారిశ్రామికవేత్తలు
- 400 మంది పైగా ఎగ్జిబిటర్లు హాజరు ● రాష్ట్రం తరఫున ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హాజరు
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్ నర్ తెలంగాణ ● టెలికాం రంగంలో ఉపాధి అవకాశాలు

టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు.



3లో

## అంతా ఇంతే!




కనీసం జాకెట్లు పంచినా బాగుండు

## హర్యానా సీఎంగా
# నయబ్ సింగ్



- నేడు ప్రమాణ స్వీకారం
- గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన అమిత్‌షా
- ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా వినతి
- ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న ప్రధాని మోడీ

వివరాలు-6లో

## క్రమ శిక్షణ
# ఉల్లంఘిస్తే చర్యలు



7లో


- ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు
- పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ● హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పార్టీ శ్రేణులకు హెచ్చరిక

క్రమశిక్షణ ఉల్లంగిస్తే చర్యలు తప్పవు, ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు, పార్టీ లైన్‌లో పని చేయాల్సిందే నని తెలంగాణ పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులను హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు
# అడ్డంగా నిలబడతాం

- 1980లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందన్న ● కేటీఆర్ పార్టీ లీగల్ సెల్ ద్వారా మూసీ పరీవాహక బాధితులకు అండగా ఉంటామని హామీ ● బిల్డర్లు, వ్యాపారవేత్తలను బెదిరించేందుకే హైడ్రాను తీసుకువచ్చారన్న కేటీఆర్

హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని వెల్లడించారు.



3లో

## గంగా నదిపై భారీ రైలు - రోడ్డు బ్రిడ్జి



6లో

- వారణాసి వద్ద భారీ మల్టీట్రాకింగ్ నిర్మాణం ● రైళ్లు, ట్రక్కులు, కార్లు నడిచేవిధంగా బ్రిడ్జి ● వంతెనపై 4 రైల్వే ట్రాక్‌లు, 6-లేన్ల హైవే

## ఎన్నికల బరిలోకి
# పీకే పార్టీ



- బీహార్ తరారీ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ
- జన్ సూరాజ్ పార్టీ అభ్యర్థిగా ఆర్మీ మాజీ వైస్ చీఫ్ కృష్ణ సిన్హా
- మరో మూడు స్థానాల ఉప ఎన్నికలకు త్వరలోనే అభ్యర్థుల ప్రకటన ● పాట్నా మీడియా సమావేశంలో ప్రశాంత్ కిషోర్

వివరాలు-6లో


## వరద బాధితులకు అండగా.. దాతల విరాళాలు



అమరావతి : వరద బాధితులకు సహాయం కోసం పలువురు దాతలు విరాళాలు అందించి దాతృత్వం చాటుకుంటున్నారు. సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి దాతలు చెక్కులు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో పలువురు దాతృ, ప్రముఖులు, పారిశ్రామిక, వ్యాపార, విద్యా, వాణిజ్య సంస్థలు చెందిన వారు తమ వంతు సాయంగా విరాళంగా అందించారు. ఈరోజు చెక్కులు అందించిన వారిలో.
1. గుంటూరు జిల్లా క్వారీ అండ్ క్రషర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.16 లక్షలు
2. మాస్టర్ మైండ్స్ అకాడమీ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ కృష్ణ రూ.7 లక్షలు
3. శివ శేఖర్ నాయుడు(ఎన్ఆర్ఐ న్యూజిలాండ్) రాజశేఖర్ రూ.2 లక్షలు 4. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి రూ.2 లక్షల 60 వేలు
5. కలధర్ ట్రావెల్స్ రూ.1 లక్ష
6. చెరుకూరి సీతారామయ్య రూ.1 లక్ష
7. సాలూరు డాక్టర్ల బృందం తరవున రూ.1 లక్షను మంత్రి గుమ్మడి సంధ్యారాణి అందించారు.
8. కంతేటి నిర్మల రూ.1 లక్ష
9. వాదాడ గణేశ్వరరావు రూ.1 లక్ష
10. శుభం డెవలపర్స్ రూ. 1లక్ష
11. గుజ్జర్ల పూడి రాజ్యలక్ష్మి రూ.1 లక్ష
12. గుజ్జర్లపూడి వేంకటేశ్వర రావు రూ.1 లక్ష
13. బిల్లా రాజారావు రూ.71 వేలు 14. కావూరి దాసు రూ.50 వేలు 15. దీప్తి ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.40 వేలు వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

### ● ఆరు విధానాలతో రాష్ట్ర అభివృద్ధి ● ఐటీ, టూరిజంలకు నూతన పాలసీలు
### ● రతన్ టాటాను స్ఫూర్తిగా తీసుకుని ఇన్నోవేషన్ హబ్ మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఒకేసారి ఆరు విధానాలను తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. కొత్త పాలసీలపై ఎంతో కసరత్తు చేశామన్నారు. ఎన్నికల సమయంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చామన్నారు. దీనిలో భాగంగా రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించడమే లక్ష్యంగా కొత్త పాలసీలను తెస్తున్నామన్నామని మీడియా సమావేశంలో వివరించారు. మంత్రి మండలి సమావేశం తరువాత ఆయన మాట్లాడుతు...

**జాబ్ ఫస్ట్ పేరుతోనే ..**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కొత్తగా ఆరు పాలసీలను తీసుకురావాలని నిర్ణయించామన్నారు. . ఈ కొత్త విధానాలు రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్గా తయారవుతుందన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎమ్ఈ ఎంటర్‌ప్యూనర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0, ఏపీ ఎలక్ట్రానిక్ పాలసీ 4.0, ఏపీ ఇండస్ట్రీయల్ పార్క్ పాలసీ 4.0, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ 4.0 పాలసీలను తీసుకొస్తున్నామన్నారు. త్వరలో మరికొన్ని పాలసీలను తీసుకువస్తామన్నారు. ఐటీ, టూరిజానికి సంబంధించిన పాలసీలను తీసుకొస్తామన్నారు. ఒకేసారి ఆరు విధానాలను తీసుకొచ్చామన్నారు. కొత్త పాలసీలపై ఎంతో కసరత్తు చేశామన్నారు.

**ఉద్యోగాలు కల్పించాలి..**

నాలెడ్జ్ ఎకనమీలో ప్రపంచానికి సేవలు అందిచడంతో పాటు ఉపాధి కల్పించడమే కాకుండా డబ్బులు సంపాదించే మార్గం వచ్చిందని, అందుకే వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్యూనర్ నినాదంతో ముందుకెళ్తున్నామని చంద్రబాబు తెలిపారు. యువత ఉద్యోగాలు చేయడం కాదని, ఉద్యోగాలు కల్పించే వ్యక్తులుగా మారాలన్నారు. 25 ఏళ్లకంటే ముందు ఎన్నో పబ్లిక్ పాలసీలు తీసుకొచ్చామని, వీటిలో ఒకటి ఐటీ పాలసీ అని తెలిపారు. ఈ పాలసీ వచ్చినప్పుడు ఎన్నో ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటుచేశామని, ఎన్నో కంపెనీలను తీసుకొచ్చామన్నారు. ప్రపంచంలో ఎన్నో ప్రఖ్యాత సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు పాలసీలు రానున్న రోజుల్లో రాష్ట్ర, యువత భవిష్యత్తుకు సంబంధించి పెనుమార్పులు రానున్నాయన్నారు.

**రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

ఏపీలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నీతి, నిజాయితీగా వ్యాపారం ఎలా చేయాలనేదానికి రతన్ టాటా నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్రలో విశాఖపట్టణం, ఉభయ గోదావరి జిల్లాలకు రాజమండ్ర, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విజయవాడ లేదా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరుకు తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలుకు సంబంధించి అనంతపురంలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రధాన కేంద్రం అమరావతిలో ఉంటుందని.. మిగతా ఐదు జోన్లలో ఐదు కేంద్రాలను రతన్ టాటా పేరుతో ఏర్పాటుచేస్తామని చంద్రబాబు తెలిపారు

**మరి కొన్ని కీలక నిర్ణయాలు:**

1. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ రూపకల్పనకు ఆమోదం
2. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024 2029) ఆమోదం
3. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 (2024 2029) ఆమోదం
4. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024 2029) ఆమోదం
5. 'ప్లగ్ అండ్ ప్లే' ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 4.0 (2024-29)తో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు సంబంధించి నూతన పాలసీకి ఆమోదం
6. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0 (2024 2029) కి ఆమోదం
7. కృష్ణా జిల్లా మల్లవల్లిలోని ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన కొన్ని సమస్యలపై ఏపీఐఐసీ ప్రతిపాదించిన ప్రణాళికకు ఆమోదం
8. దాదాపు 150 ఎకరాల్లో అందుబాటులో ఉన్న ప్లాట్లను 349 మంది కేటాయింపుదారులకు తిరిగి కేటాయించడంతో పాటు లేఅవుట్‌ను క్రమబద్ధీకరించడం జరుగుతుంది.
9. అదేవిధంగా ఇండస్ట్రియల్ పార్కులో ప్లాట్ల రేట్లపై కేటాయింపుదారుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుంటూ ప్రభుత్వం గతంలో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఎకరం రూ.16.50 లక్షలకు కేటాయించాలని చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
10. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం కింద మల్లవల్లిలో మౌలిక సదుపాయాల కల్పన పనులకుగాను రూ.1,000 కోట్ల రుణానికి ప్రభుత్వ హ్యాండ్ హోల్డింగ్ కు ఏపీఐఐసీ చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

## నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు కృష్ణదేవరాయులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం నాడు భేటీ అయ్యారు. సీఆర్ఐఎఫ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ. 400 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యావాదాలు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ - జాతీయ రహదారి (-16)కి ఇరువైపులా కుప్పగంజి వాగు నుండి వోగేరు వాగు వరకు (సుమారు 8 కి.మీ) అవుట్‌ఫాల్ డ్రైన్‌ల నిర్మాణం కోసం ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని నితిన్ గడ్కరీని ఎంపీ లావు కృష్ణదేవరాయలు కోరారు. ఈ అభ్యర్థనకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.
కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రోడ్లు ఇవే..
దుర్గి నుండి వెల్దుర్తి రోడ్డు.
పాలువాయి జంక్షన్ నుండి సత్రశాల రహదారి (వయా పాశర్లపాడు, జెట్టిపాలెం రోడ్డు).
మాచర్ల . కొండ, గొట్టిపాళ్ల మీదుగా సౌత్ రోడ్. కండ్లకుంట గుడిపాటి చెరువు నుండి లోయపల్లి-లచ్చుమ్మబావి తండా రోడ్డు వరకు. అలాగే గుంటూరు జిల్లాలోని గుంటూరు-నల్లపాడు రైల్వే సెక్షన్‌లో 4-లేన్ శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 98 కోట్లను మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి కృతజ్ఞతలు తెలిపారు.

**పల్నాడుకు మరో మహా రోడ్డు**

కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ. 881.61 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 49.917 కిలోమీటర్లు దూరం ఉన్న ఈ జాతీయ రహదారి 4లైన్ల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేదికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.

### బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై

## మంత్రుల సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొంది స్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్నఅన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్ లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివి ధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో 8 మంది రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ముందుగా బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత...మంత్రులకు వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి... బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు.

## మద్యం దుకాణాలు ప్రారంభం

### ● ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో వ్యాపారం ● బ్రాండెడ్ మద్యం ధరల్లో మార్పులు
### ● క్వార్టర్ మందు రూ 99.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రధాన ప్రతినిధి : ఏపీలో కొత్త మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులకే షాపులు కేటాయించింది. కొత్త దుకాణాలకు మార్గదర్శకాలు ఖరారు చేసింది. బ్రాండెడ్ మద్యం ధరల విషయంలోనూ మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక.. క్వార్టర్ మందు రూ 99కే అమ్మాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మద్యం దుకాణాలకు సమయాలను ప్రభుత్వం ప్రకటించింది. కొత్త కిక్కు ఏపీలో గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మద్యం దుకాణాలు క్లోజ్ అయ్యాయి. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీకి అనుగుణంగా కొత్త దుకాణాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి. రెండేళ్ల కాల పరిమితితో ప్రభుత్వం నిర్వహించిన టెండర్లకు అనుగుణంగా నేటి నుంచి కొత్త మద్యం వ్యాపారం ప్రారంభమైంది. నేడు కేటాయించిన ప్రాంతాల్లో మద్యం వ్యాపారులు తాత్కాలికంగా తమ షాపులను ప్రారంభించనున్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో తమ షాపులను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్ర 10 గంటల వరకు ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహించుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ధరల్లో మార్పులు ధరల విషయంలోనూ ప్రభుత్వం తాజాగా మార్పులు చేసింది. మద్యం అమ్మకాల పైన రెండు శాతం సెస్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డ్రగ్స్ నిరోధానికి ఈ మొత్తాన్ని వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విధి విధానాలు ఖరారు చేసింది. అదే విధంగా ఏదైనా ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధర రూ 150.50 గా ఉంటే..ఆ దానిని రూ 160 వసూలు చేయనున్నారు. ఈ మేరకు ప్రివిలేజ్ ఫీజు అదనంగా పెంచింది. క్వార్టర్ బాటిల్ ధర 90.50గా ఉంటే ఏపీఎఫ్ కలిపి దాని ధర 100 రూపాయలు అవుతుంది.

## వైసీపీ ఓటమికి జగనే కారణం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఓటమికి జగనే కారణం అంటూ బాంబ్ పేల్చారు. వైసీపీ ఓట్మికి కోటరీ కాదు.. వైఎస్ జగనే కారణమన్నారు. జగన్ ఎవరి మాట వినరని ఆరోపించారు. ఆరు నెలలకొకసారి జగన్‌ను క్లిసే అవ్కాశం వస్తుందని, కొందరికి ఆ అవకాశం కూడా ఉండదని తెలిపారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల అధికారులను వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. భారీ వర్షాలపై చంద్రబాబు సమీక్ష మరోవైపు ఏపీ ప్రభుత్వం కూడా వర్షాలు, వరదల పైన దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చర్యలను చేపడుతోంది. నిన్నటికి నిన్న హోం మంత్రి వంగలపూడి అనిత భారీ వర్షాలు నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవలసిన చర్యలను అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక తాజాగా భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.అధికారులకు వర్షాల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలన్న సీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆకస్మికంగా కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు సహా పలు జిల్లాలలో కురుస్తున్న వర్షాలపైన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎం వర్ష ప్రభావిత జిల్లాలలోని పరిస్థితులను నివేదించాలని సూచించారు. ఆకస్మిక వరదలకు ఛాన్స్... అలెర్ట్ చేసిన సీఎం నిన్నటి నుండి నెల్లూరు జిల్లాతో సహా పలు జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాల పైన అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు కొన్ని ప్రాంతాలలో 20 సెంటీమీటర్ల పైగా వర్షం కురిసింది అని, ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందన్న సమాచారం నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నెల్లూరు జిల్లాలో వర్ష బీభత్సం.. ప్రమాదంలో పెన్నా బ్రిడ్జి ఇదిలా ఉంటే నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అక్కడ వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాలు, మండలాలలో భారీగా వరద నీరు చేరుతుంది .దీంతో వివిధ గ్రామాలలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నెల్లూరులో భారీ వర్షాల కారణంగా ప్రమాదంలో పెన్నా బ్రిడ్జి ప్రాంతం ఉంది.జిల్లాలలో కంట్రోల్ రూమ్ లు దీంతో అధికారులు పరిసర ప్రాంతాల వాసులను అప్రమత్తం చేస్తున్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే జిల్లాలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. వరద సహాయక బృందాలను రంగంలోకి దింపారు.

## ఇసుక, మద్యంలో అడ్డంగా దొరికిన టీడీపీ ఎమ్మెల్యేలు

### ● నిఘా సంస్థల నివేదికలు ● వీరితో ప్రత్యేకంగా సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సొంత పార్టీలోని కొందరు ఎమ్మెల్యేల అడ్డంగా దొరికేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నా వినకుండా మద్యం..ఇసుక టెండర్లలో ఇష్టారాజ్యం వ్యవహరించిన ఎమ్మెల్యేలు చంద్రబాబు నిఘా తో ఆధారాలతో చిక్కారు. మొత్తం 18 మంది ఎమ్మెల్యేలు ఆ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరి పైన చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. ప్రత్యేకంగా పార్టీ ఎమ్మెల్యేలతో చంద్రబాబు భేటీకి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు వారి విషయంలో చంద్రబాబు నిర్ణయం ఏంటి. ఎమ్మెల్యేలపై ఆరోపణలు రాష్ట్రంలో కొందరు టీడీపీ ఎమ్మెల్యేల వ్యవహార శైలిపైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు మద్యం, ఇసుక వ్యాపారాల్లో మితి మీరి వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు వారికి హెచ్చరికలు చేసారు. ఎవరైనా మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.జిల్లాల్లో కొందరు ఎమ్మెల్యేల తీరుపై టీడీపీ కార్యకర్తలు సైతం అసంతృప్తితో ఉన్నారు. వారిని కట్టడి చేయాలంటూ చంద్రబాబుకు మొరపెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేలు, ఎంపీల భేటీ ఏర్పాటు చేసారు. ఇప్పటికే నిఘా వర్గాల ద్వారా వివాదాస్పదంగా మారిన ఎమ్మెల్యేల జాబితా చంద్రబాబు సిద్దం చేసుకున్నారు. 18 మందిని గుర్తించినట్లు తెలుస్తోంది. చంద్రబాబు సీరియస్ ఎమ్మెల్యేల భేటీ తరువాత వారితో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. వారిలో చిత్తూరు, ఉభయ గోదావరి తో గుంటూరు, ప్రకాశం కు చెందిన ఎమ్మెల్యేలు ఉన్నట్లు పార్టీ నేతల సమాచారం. అక్రమ, అవినీతి, అధికార దుర్వినియోగానికి సంబంధించిన వ్యవహారాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు వారి కుటుంబసభ్యులూ ఎక్కడా తల దూర్చడానికి వీల్లేదని గట్టిగా చెప్పనున్నారు. తీవ్రమైన ఆరోపణలను ఎదుర్కొంటున్న కొందరు ఎమ్మెల్యేలను మాత్రం విడి విడిగా ఒక్కొక్కళ్లను పిలిపించి మాట్లాడనున్నారు. ఇప్పటికే వైసీపీ మద్యం, ఇసుక వ్యవహారాల్లో అధికార పార్టీ అవినీతికి పాల్పడుతోందంటూ ఆరోపణలు చేస్తోంది. మద్యం టెండర్ల విషయంలో నూ సొంత పార్టీ నేతలు హెచ్చరించిన మారకపోవటాన్ని చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నారు. ఫైనల్ వార్నింగ్ దాదావు 18 ఎమ్మెల్యేల ప్రవర్తన విసిగిస్తోందని చంద్రబాబు సన్నిహితుల వద్ద అన్నట్లు సమాచారం. వీరి విషయంలో మాత్రం చంద్రబాబు కఠినంగానే వ్యవహరించటం ఖాయంగా కనిపిస్తోంది.రి వ్యవహారశైలి క్యాడర్‌కు అన్యాయం చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిని అలాగే వదిలేస్తే 2014-19మధ్య జరిగిన తప్పిదమే పునరావృతమవుతుందని పలువురు



సీనియర్లు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే, పార్టీలో ఇప్పుడు ఈ 18 మంది లిస్టులో ఉన్న వారి పేర్ల పైన ఉత్కంఠ కొనసాగుతోంది. విడిగా పిలిచే జాబితాలో తమ పేరుందేమో అని ఉత్కంఠ కొందరు నేతల్లో నెలకొంది. దీంతో, 18న చంద్రబాబు నిర్వహించే సమావేశంలో నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.


## ఏపీఐడిసి ఛైర్మన్‌ను అభినందించిన డాక్టర్ కే సి రాజు



అమరావతి బ్యూరో ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ ఇండ స్ట్రియల్ ఇన్ఫ రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మంతెన రామరాజు నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రదంగా వారిని కలిసి 2026 లో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు తమ సహకారాన్ని అందించవలసిందిగా కోరుతూ మంగళవారం మంగళగిరిలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంపప్రసాద్ కలిసి అభినందించడం జరిగింది. 2022 భీమవరంలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిన మొదటి ప్రపంచ తెలుగు మహాసభలను వారి నియోజకవర్గం ఉండి నిర్వహించడం జరిగింది. 2026 జనవరిలో ప్రపంచ మూడో ప్రపంచ తెలుగు మహాసభలు అమరావతిలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కార్యక్రమంలో మంతెన మనోహర్ రాజు పాల్గొన్నారు.

## క్యాట్ ఆదేశాలను సమర్థించిన తెలంగాణా హైకోర్టు

### ● ఏపీలో రిపోర్టు చేయాలంటూ ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, ఆమ్రపాలి కాట, వాణీప్రసాద్, రొనాల్డ్ రోస్ (తెలంగాణ), సి.హరికిరణ్, లోతేటి శివశంకర్, జి.సృజన(ఏపీ) తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. క్యాట్ ఆదేశాలను సమర్థించింది. డీవోపీటీ ఉత్తర్వుల ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని క్యాడర్ వివాదంలో ఏడుగురు ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టులో షాక్ తగిలింది. తమ బదిలీలపై క్యాట్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులకు న్యాయస్థానంలో నిరాశ తప్పలేదు. ఐఏఎస్ అధికారులు వేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. వెంటనే ఏడుగురు అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. దీంతో హైకోర్టులోనూ వారికి ఊరట దక్కలేదు. క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, ఆమ్రపాలి కాట, వాణీప్రసాద్, రొనాల్డ్ రోస్ (తెలంగాణ), సి.హరికిరణ్, లోతేటి శివశంకర్, జి.సృజన(ఏపీ) తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. క్యాట్ ఆదేశాలను సమర్థించింది. డీవోపీటీ ఉత్తర్వుల ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది.

**హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

ఐఏఎస్ అధికారుల లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాసేవ కోసమే ఐఏఎస్‌లు ఉన్నారని వ్యాఖ్యానించింది. కేంద్రం ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లాలని సూచించింది. ట్రిబ్యునల్ పిటిషన్ కొట్టివేసిందని కోర్టులకు రావడం సరైన నిర్ణయం కాదని పేర్కొంది. మరోవైపు క్యాట్‌లో నవంబర్ నాలుగో తేదీన విచారణ ఉందన్న ఐఏఎస్ అధికారుల తరువు న్యాయవాది.. ఈ పదిహేను రోజుల పాటు రిలీవ్ చేయవద్దని కోరారు. అయితే స్టే ఇస్తూ పోతే ఈ వ్యవహారం ఎప్పటికీ తేలదన్న హైకోర్టు.. క్యాట్‌లోనూ సీనియర్ అధికారులు ఉంటారని పేర్కొంది. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. క్యాట్ ఆదేశాలను సమర్థిస్తూ ఐఏఎస్ అధికారుల పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది.

**రిపోర్టు చేయాలంటూ..**

ఐఏఎస్ అధికారులు వెంటనే డీవోపీటీ కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని హైకోర్టు సూచించింది. బాధ్యతాయుతమైన అధికారులుగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అభిప్రాయపడింది. మరోవైపు డీవోపీటీ ఉత్తర్వుల ప్రకారం అక్టోబర్ 16 అంటే ఇవాళ సాయంత్రంలోగా వారంతా వారి సొంత రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సి ఉంది. క్యాట్ సైతం ఇవే ఆదేశాలు జారీ చేసింది. క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించినా ఊరట దక్కలేదు.

**ముందుగా క్యాట్‌లో..**

ఏపీ విభజన సందర్భంగా జరిగిన క్యాడర్ కేటాయింపులకు విరుద్ధంగా తెలంగాణ, ఏపీలో పనిచేస్తున్న ఏడుగురు ఐఏఎస్ అధికారులు తమ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేయడంతో.. అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. అయితే తమకు కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లిపోవాలని ఐఏఎస్ అధికారులకు క్యాట్ స్పష్టం చేసింది. ఐఏఎస్ అధికారులు ఇళ్లలోనే కూర్చొని సేవ చేస్తామంటే కుదరదని వ్యాఖ్యానించింది. ఈ నెల 16న ఎక్కడి అధికారులు అక్కడికి వెళ్లిపోవాలంటూ డీవోపీటీ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి క్యాట్ నిరాకరించింది. ఈ ఆదేశాలతో తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్‌లు ఏపీకి.. ఏపీలో పనిచేస్తున్న వారు తెలంగాణకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. తాము ఎక్కడ పనిచేస్తున్నామో అక్కడే ఉంటామని.. డీవోపీటీ ఇచ్చిన ఆర్డర్‌ను కొట్టేయాలని పేర్కొంటూ ఏడుగురు ఐఏఎస్ అధికారులు హైదరాబాద్ క్యాట్‌లో పిటిషన్‌లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఐఏఎస్ అధికారుల తరవు లాయర్ల వాదనలతో ఏకీభవించని క్యాట్ తమకు కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

# దేవాలయాల పై దాడులకు పాల్పడిన దుండగులను ఖటినంగా శిక్షించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ లో వరుసగా హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వరుస దాడులను నిరసిస్తూ బుధవారం రాత్రి 7 గంటలకు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించింది.
బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో దాదాపు 40 నిమిషాలపాటు అన్ని విషయాలు చర్చించారు. ఇలాంటి దుర్ఘటనలతో నగరంలో అలజడి రేగి శాంతి భద్రతలు అదుపుతప్పుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ మసీదులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మసీదుల్లో నివసిస్తున్న విదేశీ చొరబాటు దారుల వల్లే నగరానికి ముప్పు పొంచి ఉందని విహెచ్పి నేతలు ఆందోళన చెందారు. దేవాలయల వద్ద నిఘా పెంచాలని డిమాండ్ చేశారు. దోషులను దొంగలుగా, పిచ్చి వారిగా ముద్రవేసి రక్షించ వద్దని కమిషనర్ కు సూచించారు. ఇతర ప్రాంతాలతోపాటు, ఇతర దేశాలనుంచి అక్రమంగా వలస వచ్చిన వ్యక్తులను గుర్తించి తరిమేయాలన్నారు. సికింద్రాబాద్ లోని కుమ్మరివాడ లో గల మసీదు కూడా అక్రమంగా నిర్మించారని చెప్పారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఆనంద్ మాట్లాడుతూ భద్రతా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమీషనర్ కు అందించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి,నాయకులు రామరాజు, రావినూతలశశిధర్ ,వేంకటేశ్వరరాజు,,పగుడాకుల బాలస్వామి,శివరాములు, కిశోర్, అనంత్,తిరుపతిలు కమీషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# హైదరాబాద్ నగర విస్తరణకు సకల చర్యలు

● హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణరంగం విస్తరిస్తుంది ● బిల్డర్ల సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం
● బిల్డర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు
● హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ నగరాన్ని బాగా విస్తరింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్ తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశమయ్యారు. బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, యావత్ మంత్రిమండలి మీతో పంచుకోవాలని కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బిల్డర్లకు తెలిపారు. హైదరాబాద్ నగరం విస్తరణలో బిల్డర్స్ పాత్ర బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా కోరుకుంటుంది అని తెలిపారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా మార్చేందుకు తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం మాత్రమే వీటిని ఖర్చు చేస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియం లు , స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలపబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు బిల్డర్స్ కోరిన విధంగా బ్యాంకర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రధాన ప్రభుత్వ శాఖల ద్వారా బిల్డర్స్ కోరుకున్న విధంగా స్పష్టత ఇప్పిస్తామని బిల్డర్లకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. హైదరాబాద్ నగర రాజ్యాంగ విస్తరించింది. ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలు కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉన్నత లక్ష్యమే తప్ప ఈ ప్రభుత్వానికి మరో ఉద్దేశం లేదని వివరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచితేనే నిర్మాణరంగం పెరుగుతుంది, మూసీ నదిని పునర్జీవింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బలంగా భావిస్తుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా ఉన్న చెరువులు, కుంటలు క్రమంగా కనుమరుగవుతున్నాయి, వాటిని కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైన ఉందని వివరించారు. బిల్డర్స్ సంపద సృష్టికర్తలు.. మీ సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం.. రాష్ట్ర ప్రభుత్వం మీతో ఉంది.. రాష్ట్రంలో నిర్మాణరంగం ఎదగాలని యావత్ మంత్రి మండలి బలంగా కోరుకుంటుందని తెలిపారు. సమస్యలపై ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటామని బిల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు, మీ అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాను అని తెలిపారు. అన్ని అంశాలు ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం చేస్తామని తెలిపారు.

**హైదరాబాద్నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా హైదరాబాద్ నగరం అభివృద్ధికి పదివేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. బిల్డర్ల సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఆ ఆలోచన మేరకే బిల్డర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# స్టేరిలైట్‌లో టీ ఫైబర్ ఎంవోయూ

●మూడు రోజులపాటు జరిగే సదస్సులో 190 దేశాల ప్రతినిధులు ● 3000 మంది పారిశ్రామికవేత్తలు
● 400 మంది పైగా ఎగ్జిబిటర్లు హాజరు ● రాష్ట్రం తరపున ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హాజరు
● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్ నర్ తెలంగాణ ● టెలికాం రంగంలో ఉపాధి అవకాశాలు

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు. మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని.. విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీని వల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సిందియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున టీ ఫైబర్, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో ఫైబర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని.. వాటిని తెలంగాణాకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. గతంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకు వెళ్లారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాలకు సంబంధించి ఫైబర్ నెట్‌వర్క్ కోసం అటవీ శాఖా అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈ అనుమతుల అంశాన్ని కేంద్రం పరిష్కారం చేయాలని తాము



కేంద్రాన్ని కోరామన్నారు. దీనిపై కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు 190 దేశాల ప్రతినిధులు, 3 వేల మంది పారిశ్రామికవేత్తలు, 400 మందికి పైగా ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అలాగే తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు దాదాపు 900 స్టార్టప్ కంపెనీలు 120 దేశాల నుంచి తరలి వచ్చాయి. ఈ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది.

# మూడు రోజులుగా కాలేజీలు బంద్

● ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 4వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించాలని రాష్ట్రంలో 1800 కాలేజీలు గత మూడు రోజులుగా తాళాలు వేసి బంద్ జరుపుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు. ఇలా ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీలా యాజమాన్యాలు బంద్ జరపడం కాలేజీలకు తాళాలు వేయడం గత 76 సంవత్సరాలుగా ఎప్పుడూ జరగలేదు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ పెద కులాల పిల్లలు చదువుకునే కాలేజీలు మూసివేస్తే ప్రభుత్వం పట్టించుకోదా! యాని ప్రశ్నించారు. అనేక స్కీములకు కాంట్రాక్టర్ల వేలకోట్ల బిల్లులు చెల్లిస్తున్నారు. కానీ చదువుకునే విద్యార్థుల మెస్ బిల్లులు - స్కాలర్షిప్లు చెల్లించడానికి బడ్జెట్ లేదయాని ప్రశ్నించారు. ఈ నెలల కాలంలో ఏయే బిల్లులు చెల్లించారో శ్వేత పత్రం ప్రకటించాలని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. ఫీజులు కట్టి సోమత లేని వారు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాదన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య సూచించారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం చెల్లించవలసిన ఫీజు రియంటర్స్మెంట్ చెల్లించకపోవడంతో కళాశాల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారి కళాశాలల ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక భవనాలకు హద్దులు కట్టలేక కరెంటు బిల్లులు కూడా కట్టలేని స్థితిలో ఉన్నప్పటికీ అందిన మేరకు అప్పులు చేసే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటివరకు కళాశాలలను నడిపించాము. కానీ ఇప్పుడు జీతాలు లేక ఉద్యోగాలు సహకరించడం లేదు అద్దెలు ఇవ్వలేకపోవడం వలన భవన యాజమానులు కాలేజీ భవనాలు ఖాళీ చేయమనున్నారు. కనీసం రోజువారి నిర్వహణ కూడా భారంగా మారింది ఇలాంటి విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లిస్తే తప్ప కళాశాలను నిర్వహించలేవని ఇట్టి అనువార్య పరిస్థితులలో మాత్రమే ఈ బంద్ తలబెట్టాయి. కావున వీరి పరిస్థితిని అర్థం చేసుకొని మాకు సహకరిస్తూ ఫీజుల బకాయిలు తక్షణమే విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుక వచ్చి కళాశాలలను విద్యార్థులను కాపాడాలని ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తో కాలేజీ యజమాన్యాలు చర్చలు జరిపారు.

# సీఎం సంతకంకు విలువ లేదా?

● ముఖ్యమంత్రి సంతకం చేసినా బదిలీల్లేవ్! ● ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య విభేదాలు..
● ఆగిన సచివాలయ ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లు ● గత నెల 30నే ఆమోదం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సచివాలయంలో సెక్షన్ అధికారుల (ఎస్‌వో)ను వెంటనే బదిలీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సెప్టెంబరు 30నే సంబంధిత ఫైలుపై సంతకం కూడా చేశారు. రెండు వారాలు దాటినా.. ఇప్పటికీ బదిలీలు జరగలేదు. ఈ జాప్యానికి ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య భేదాభిప్రాయాలే కారణమని తెలుస్తోంది. అన్ని శాఖల్లోనూ ఏళ్లతరబడి ఒకే చోట కొనసాగుతున్న ఉద్యోగులందరినీ బదిలీ చేయాలని ఒక ఉన్నతాధికారి ఫైల్ సిద్ధం చేశారు. అయితే కొన్ని శాఖల్లో దీర్ఘకాలంగా ఉన్న వారిని కూడా బదిలీ చేయొద్దని మరో ఉన్నతాధికారి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇద్దరి మధ్య పంచాయితీ తేలకపోవడంతో బదిలీల ఫైల్‌కు మోక్షం లభించడం లేదు. దసరాలోపే బదిలీలు పూర్తవుతాయని సచివాలయ ఉద్యోగులు భావించినా ఇప్పటికీ ఆ వ్యవహారం కొలిక్కి రాలేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక పదేళ్లలో ఒక్కసారి కూడా సచివాలయ ఉద్యోగుల బదిలీలు జరగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి ప్రాధాన్య శాఖల్లో కొనసాగుతున్న ఉద్యోగులను ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా మార్చకపోవడంపై ఉద్యోగుల్లో అసంతృప్తి పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక బదిలీలు జరుగుతాయని ఆశించారు. పది నెలలైనా కదలిక లేకపోవడంతో ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తొలుత ఎస్‌వో క్యాడర్‌లో బదిలీలు చేయాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది.

**180 మంది ఎస్‌వోల బదిలీకి ఆమోదం** సచివాలయ నిబంధనల ప్రకారం మూడు రోజుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి. సెప్టెంబరు 30న సీఎం రేవంత్‌రెడ్డి ఫైల్ మీద సంతకం చేశారు. సుమారు 180 మంది ఎస్‌వోలను ఫోకల్, నాన్‌ఫోకల్, సెమీ ఫోకల్‌గా విభజించి బదిలీ చేయాలని సూచించారు. దీనిపై వారం రోజుల పాటు జీఏడీ అధికారులు కసరత్తు చేశారు. 180 మంది ఉద్యోగుల వివరాలతో బదిలీల ప్రతిపాదనలు ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లాయి. కానీ, ఫైల్ ముందుకు కదల్లేదు. ఇందుకు అధికారుల మధ్య విభేదాలే కారణమని ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చినా సకాలంలో బదిలీలపై నిర్ణయం తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ఉద్యోగులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో



కీలకంగా వ్యవహరించిన కొందరు సీనియర్ ఐఏఎస్ అధికారులు తమకు అనుకూలమైన వ్యక్తుల బదిలీలు జరగకుండా అడ్డుపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఎస్‌వోల బదిలీల ప్రక్రియ జాప్యం కావడంతో సహాయ కార్యదర్శి నుంచి ఆ పై స్థాయిలో ఉండే కార్యదర్శుల బదిలీలు నిలిచిపోయాయి. వీటిపైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# పూలే విగ్రహ ధ్వంసం ప్రజాపాలనపై దాడి

● ఓరుగల్లులో పూలే విగ్రహ విధ్వంసంపై మండిపడ్డ బీసీ రాజ్యాధికార సమితి
● మహనీయుల విగ్రహాల పరిరక్షణకు ఆర్డినెన్స్ ను, ప్రత్యేక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి
● బీసీ రాజ్యాధికార సమితి దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వరుసగా కొనసాగుతున్న మహనీయుల విగ్రహాల విధ్వంసాన్ని నిరసిస్తూ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంజాల రాజేందర్ నేతృత్వంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బీసీ, ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ముక్త ఖంఠంతో నినదించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ వరంగల్ లో మహనీయుల విగ్రహాల విధ్వంసం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గతంలో ఇదే ప్రాంతానికి చెందిన ఉర్సు ప్రాంతంలో విగ్రహ ధ్వంసానికి పాల్పడగా ఈ అంశాన్నిక్ రాష్ట్ర వ్యాప్తంగా హోరెత్తించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ధ్వంసమైన విగ్రహ స్థానంలో పోలీసులు కొత్త విగ్రహాన్ని పునః నిర్మించగా జ్యోతిబాపూలే విగ్రహానికి దాసు సురేశ్ పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించి దుండగులను శిక్షించాల్సిందిగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలన జ్యోతిబా పూలే భవనం నుండే కొనసాగుతుందనీ కావున ఈ విధ్వంసాన్ని ప్రజాపాలనపై దాడిగా భావిస్తున్నామన్నారు. దుండగులను 24 గంటల్లో అరెస్టు చేసి వారిని శిక్షించాలన్నారు. దుండగులను శిక్షించాలని, ఇటువంటి దుశ్చర్యలు మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల విగ్రహాల విధ్వంసం జరగకుండా వెంటనేక్ ఒక ఆర్డినెన్స్ తీసుకురావాలని దాసు సురేష్ డిమాండ్ చేసారు. మహనీయుల విగ్రహాల పరిరక్షణకై రాష్ట్ర స్థాయిలో ఒక పటిష్టమైన కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కులగణనను బీసీలకు మాత్రమే పరిమితం చేయకుండా అన్ని వర్గాలతో కూడిన సమగ్ర కులగణన జరిగినప్పుడే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ నెరవేరుతుందనీ సంపూర్ణ "సామాజిక ఎక్స్ రే" అప్పుడే సాధ్యమవుతుందని దాసు సురేశ్ తెలిపారు.. సమగ్ర కులగణన నిర్వహణకు ప్రస్తుత జిఓ ను వెంటనే సవరించాలన్నారు..మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో %జుఔా% రిజర్వేషన్లతో బీసీ ఎస్సీ ఎస్టీ లకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించడానికి త్వరలోనే రాష్ట్ర స్థాయి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , మాజీ వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మారావు, బిజెపి వరంగల్ ఈస్ట్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి కుసుమ సతీష్, బీసీ నాయకులు ఆడెపు రవీందర్ ,వడ్నాల నరేందర్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాఅధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగేందర్ యాదవ్ ,వరంగల్ జిల్లా ఇంచార్జ్ వడ్డెమనుకోట తిరుపతి , మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గండి వీరేందర్ గౌడ్, నర్సంపేట నియోజకవర్గా కన్వీనర్ కొండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

# ఏడుగురి మృతి

● మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు
● మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో విషాదం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలోని మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మృతి చెందినవారిలో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు, ఓ పురుషుడు ఉన్నారు. మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండలం ఉసిరికపల్లి వద్ద ఈరోజు సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది..మృతులను పాముబండ తండాకు చెందిన వారిగా గుర్తించారు. రోడ్డుపై గుంతలు ఉండటంతో వేగంగా వెళుతున్న కారు కల్వర్టును ఢీకొట్టింది. కారు ఎగిరి పక్కనే ఉన్న కాల్వలో పడింది. దాంతో కారులో ఉన్న వారు నీట మునిగి చనిపోయారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. కారు నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

**సీఎం రేవంత్ రెడ్డిదిగ్భ్రాంతి** మెదక్ జిల్లా రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, అవసరమైన సాయం అందించాలని ఆదేశించారు.

# రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డంగా నిలబడతాం

● 1980లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందన్న ● కేటీఆర్ పార్టీ లీగల్ సెల్ ద్వారా మూసీ పరీవాహక బాధితులకు అండగా ఉంటామని హామీ ● బిల్డర్లు, వ్యాపారవేత్తలను బెదిరించేందుకే హైడ్రాను తీసుకువచ్చారన్న కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని వెల్లడించారు. ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో పర్యటించి మురుగు నీటి శుద్ధి కేంద్రాల పనులను పరిశీలిస్తామన్నారు. హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల మధ్య గొడవ జరిగిందన్నారు. తాము బస్తీల్లోకి వెళ్లి పార్టీ లీగల్ సెల్ ద్వారా బాధితులకు అండగా ఉంటామన్నారు. మూసీ విషయంలో ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతోందని విమర్శించారు. మూసీ పరీవాహక పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిల్డర్లు, వ్యాపారవేత్తలను బెదిరింపులకు గురి చేసేందుకే హైడ్రాను తీసుకువచ్చారని ఆరోపించారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. మూసీ నది పరీవాహక ప్రజలకు యాభై ఏళ్ల క్రితం ప్రభుత్వమే పట్టాలను ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేసిందన్నారు. ఇన్నాళ్లూ వారి చేత నల్లా బిల్లు, కరెంట్ బిల్లు కట్టించుకుందని తెలిపారు. ఇప్పుడు వచ్చి కనీసం నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూలుస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఒక్క ఉద్యోగమూ రాదన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడమేమిటని మండిపడ్డారు.

# నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం మోపాలి

## ఎక్సైజ్ అధికారులకు డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డ్రగ్స్, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పై ఉక్కుపాదం మోపాలని డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ టాస్క్ ఫోర్స్ అధికారులను అదేశించారు. మంగళవారం అబ్కారీ భవన్‌లో రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 56 కేసులు నమోదు చేశారని.. 53 మందిని అరెస్టు చేసి 111 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దూల్‌పేట్‌లో గట్టి చర్యలు చేపట్టడంతో గంజాయి వ్యాపారాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి అమ్మకాలు సాగిస్తున్నారనే సమాచారం ఉందని, మరింత నిఘా పెంచి గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల్లో చార్జిషీట్స్ వేయాలని, లిక్కర్ అమ్మకాల్లో ధరల వ్యత్యాసాలు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఎస్‌కే పయాజోద్దీన్, కె.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సర్కిల్-2, ఉప్పల్, టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నిట్ నెం.12/EEC-2/UPL/GHMC/2024-25, తేది: 15-10-2024
పని పేరు: 7 పనుల కోసం "CC రోడ్ H.No.2-4- 123/K/33 ఎదురుగా, రోడ్ నెం.3, సెవెన్ హిల్స్ కాలనీ, ఉప్పల్, సర్కిల్ 2, ఉప్పల్, GHMC. (ST కమ్యూనిటీ వ్యక్తులు మరియు సొసైటీలకు రిజర్వ్ చేయబడింది) వైష్ణవి స్కూల్ నుండి జ్యోతి కిరణా షాప్ వరకు PS కాలనీ, వార్డు నెం. 8-హబ్సిగూడ, సర్కిల్ 2, ఉప్పల్, GHMC." వరకు CC రోడ్డు వేయడం, **అంచనా వ్యయం : 84.80 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 24-10-2024 మ॥ 12.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ వి. హరిలాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నెం. 2, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-2,ఉప్పల్, GHMC
DIPR.RO.No.5367-PP/CL/Advt/1/2024-25 , Dt: 16-10-2024

సూర్య
హైదరాబాద్
గురువారం
17 అక్టోబర్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

గాలి, నీరు తర్వాత మానవునికి అవసరమైన మూడవ అతి ముఖ్యమైనది ఆహారం. ప్రతీ ఒక్కరికీ వైవిధ్యమైన పోషకార లభ్యత, సరైన పోషణ, ఆర్థిక స్థోమత, ఆహార భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రతీ దేశం మీద ఉంది. ప్రపంచ వ్యాప్తంగా జనాభాకు తగినంత ఆహారాన్ని ఉత్పత్తి అవుతుంది. కానీ ఆకలి కేకలు మాత్రం ఆగడం లేదు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. అనారోగ్యకరమైన తక్కువ ఖరీదైన ఆహారాలపై ఆధారపడుతున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నా వాతావరణ అననుకూలత, సంఘర్షణలు, ఆర్థిక మాంద్యం, అసమానతలు, ఆహారాన్ని వ్యర్థం చేయడం అనేవి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 73.3 కోట్ల మంది ప్రజలు ఆకలిని ఎదుర్కొంటున్నారు. ఇది పేదల బలహీన వర్గాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. సరిపడా ఆహారం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఈ హక్కును మానవ హక్కుగా గుర్తించబడింది. ప్రపంచంలోని 28 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. ఇది పోషకాహార లోపానికి ప్రధాన కారణంగా ఉంది. ఈ సందర్భంగా వ్యవసాయ ఆహార ఉత్పత్తిలో పెరుగుదల, అందరికీ ఆహార భద్రతను

## మనదేశంలోనే ఆహార లోపం ఎక్కువ

కల్పించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఈ లోపం వలన మరణాలు లేకుండా చూడడం, ఆహార వ్యర్థాన్ని కనిష్ఠం చేయడం అనే లక్ష్యాలను చేరుకోడానికి ప్రతీదేశం పాటుపడాలి. ఈ దిశగా ప్రభుత్వేతర ప్రయత్నాలను కూడా ప్రోత్సహించాలి.

ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి (సోఫి)2024 నివేదిక ప్రకారం మన దేశంలో 19.46 కోట్ల మంది పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికం. దేశంలో 55.6% అనగా 79 కోట్ల ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారానికి నోచుకోవడం లేదు. పోషకాహార లోపం ఉన్న వారి సంఖ్య 2004-06 కాలంలో 24 కోట్ల నుండి ప్రస్తుత సంఖ్యకు తగ్గడం శుభపరిణామం. 2022తో పోలిస్తే దాదాపు 3% పాయింట్లు మెరుగుపడింది. దేశ జనాభాలో 13% మంది దీర్ఘకాలిక పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. ఇది దీర్ఘకాలిక ఆహార అభద్రతను సూచిస్తుంది. 2024 ప్రపంచ ఆహార సూచిలో మొత్తం 127 దేశాలలో మనదేశం 105వ స్థానంలో ఉంది. దేశంలో జన్మించిన 27.4% మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. ఇది ఇది తల్లి పోషకాహార లోపాన్ని ప్రతిబింబిస్తుంది. ఊబకాయుల సంఖ్యను తీసుకుంటే ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 2.8%, పెద్దలలో 7.3%గా ఉంది. దేశంలో ఆహార భద్రత ఒక ప్రధాన ఆందోళనగా ఉంది. ఆహార అభద్రత అనేది ఒక వ్యక్తి యొక్క ఆహార అవసరాలు, ప్రాధాన్యతలను తీర్చగల తగినంత సురక్షితమైన పోషకమైన ఆహారాన్ని పొందకపోవడాన్ని సూచిస్తుంది. ప్రపంచ ఆహార భద్రతా సూచిక 2022 ప్రకారం ఆహార భద్రత పరంగా 113 ప్రధాన దేశాలలో మన దేశం 68వ స్థానంలో ఉండడం ఆందోళనకరమైన విషయమే. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న జనాభాలో పావు శాతం మంది అంటే 19 కోట్ల మంది మన దేశంలోనే ఉన్నారు. దాదాపు 43% మంది పిల్లలు దీర్ఘకాలికంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.

సరసమైన ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో లేకపోవడం భారతదేశం అంతటా విస్తృతంగా ఉంది. దేశ జనాభాలో 60% పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దేశవ్యాప్తంగా ఆహార భద్రత స్థాయిలకు కీలకం. వాతావరణ అస్థిరత కారణంగా వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జనాభా పెరుగుదల వలన అందుబాటులో ఉన్న వ్యవసాయ భూములు తగ్గుదల లాంటి సవాళ్ళను ఎదుర్కుంటుంది. ప్రతి సంవత్సరం దాదాపు 100 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేస్తున్నా ఆర్థిక సమస్యల కారణంగా దేశంలోని అనేక కుటుంబాలలో ముఖ్యంగా పిల్లలకు పోషకాహారం అందుబాటులో లేదు.

వ్యవసాయరంగానికి మరింత నిధులు కేటాయించి ప్రోత్సహించాలి. అందరికీ పోషకారం అందుబాటులో ఉండేటట్లు చూడాలి. సోయాబీన్స్, కాయధాన్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం ద్వారా ఈ లోపాన్ని తగ్గించవచ్చు. ఆహారం వ్యర్థం చేయడాన్ని తగ్గించడానికి ఒక చట్టం తేవాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
features@suryaa.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మద్యం మారీచుడు ఎవరో?



■ సంపూర్ణ మద్యనిషేధం విదిస్తామని నంగనాచి కబుర్లు ■ గొంతుల్లో గరాటాలు పెట్టి గరళం పోసేలా విధానాలు ■ లక్షలాది కుటుంబాల్లో శోకాగ్నులు రగిలించిన తీరు ■ మద్యం మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిన వైనం ■ గత సర్కారు హయాంలో కనీవినీ ఎరగని స్థాయిలో మద్య కుంభకోణం ■ నగదు చెల్లింపులకే మద్యం అమ్మిన గత సర్కారు తీరు సరైనదా?

నీరుకొండ ప్రసాద్
9849625610

నవరత్నాల్లో చెప్పిన మద్యనిషేధాన్ని నియంత్రణ గా మార్చి మద్యం తయారీ,సరఫరాలను వైసిపి నేతల పరం చేసి,బెల్టు షాపుల దందా కొనసాగించి,మందు బాబుల గొంతుల్లో గరాటాలు పెట్టి గరళం పోసి లక్షలాది కుటుంబాల్లో శోకాగ్నులు రగిలించిన మద్యం మారీచుడు జగన్ రెడ్డే. మద్యం ద్వారా దోపిడీకి మార్గం కనుగొన్న జగన్ అవినీతి కోసం వేసిన స్కెచ్ అనడం సిగ్గుచేటు. మద్యం మాఫియాకు,సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిందని,ఈ మాఫియాకు సూత్రదారి,పాత్రధారి మీరు కాదాచంద్రబాబు అని,అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం షాపులను మూసివేసి,వాటిని ప్రైవేటుకు, మీ వాళ్లకు అప్పగించాలన్న ఉద్దేశంతో అవినీతి కోసం వేసిన స్కెచ్ కాదా? అని జగన్ రెడ్డి ప్రశ్నిచారు. ఫక్తు లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు. మీరు అమలు చేస్తున్న మద్యం విధానం రాష్ట్రానికి,ప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరం మీ చర్యలు వెంటనే సరిదిద్దుకోవాలంటూ జగన్ రెడ్డి సుభాషితాలు చెప్పారు. అసలు మద్యం విధానం పై మాట్లాడే అర్హత మీకు ఉన్నదా జగన్ రెడ్డి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మీ హయాంలో మద్యం మాఫియా ఎంతటి సామాజిక విధ్వంసం సృష్టించిందో కళ్ళకు కడుతున్నా మద్యం పై శుభాషితాలు, నీతులు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా?కాలకూట విషం వంటి మందును తాగబోయించి జనాన్ని రోగాల పాలుజేసి, మద్యం విక్రయాల ద్వారా వేలకోట్ల రూపాయలను దండుకున్నది మీరు,మీ ముఠా కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మద్యం మీద ఆదాయం అంటే, ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేయడమేనని సుద్దులు చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యనిషేధం విదిస్తామని నంగనాచి కబుర్లు చెప్పి ఆ వాగ్దానాలన్నింటికి మంగళం పాడి దేశం లో మరెక్కడా కనీవినీ ఎరగని స్థాయిలో మద్య కుంభకోణానికి పాల్పడింది మీరు కాదా? ప్రభుత్వ మందు షాపుల్లో నగదు లావాదేవీలకు మాత్రమే అనువం తించి స్వాహా పర్వానికి పాల్పడింది మీరు కాదా?మోస కారి మాటలతో అధికారంలోకి వచ్చి మద్యం మహమ్మారిని రాష్ట్రం మీదకు వదిలి జనం సొమ్మును,ఆయురారోగ్యా లను దోచేసిన మీకు మద్యం పై మాట్లాడే అర్హత ఉన్నదా నేడు?విషతుల్యమైన మద్యం కారణంగా ఎన్నో తాళి బొట్లు తెగిపోయ్యాయి. ప్రభుత్వ మందు కోల్పోయినట్లు. మద్యం సరపరా సంస్థల నుంచి రూ.3,113 కోట్ల వరకు కమిషన్లు మీ ముఠా దండుకొన్నట్లు సమాచారం దీనికి సమాధానం చెప్పగలరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రతిపక్ష నేతగా ఇంటింటా కాపురాల్లో చిచ్చు పెడుతున్న మద్యాన్ని మూడు దశల్లో నిషేధించి, స్టార్ హొటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తానని అధికారంలోకి వచ్చి గతంలో ఎన్నడూ లేనంత గా రాష్ట్రాన్ని మద్యదరా సముద్రం చేసి, అభాగ్య జన జీవితాల్ని చిద్రం చేసిన జనకంతక పాలనలో రూ.3.50 లక్షల కోట్ల మేర పేదల రక్తాన్ని కాసులుగా పిండుకొన్నది నిజం కాదా? రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ వంద బ్రాండ్ల మద్యం తయారీకి అనుమతించినా, వాటిలో తమకు ఇష్టమైన పదహారు బ్రాండ్ల అమ్మకాలు ఎక్కువగా సాగేలా చక్రం తిప్పింది మీరు కాదా? జె బ్రాండ్ మద్యంలో ప్రాణాంతకమైన హానికర రసాయనాలున్నాయని రుజువైనా మద్యం రాబడికి గండికొట్టి, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్ని అడ్డుకోవాల న్నదే లక్ష్యం అంటూ ప్రతిపక్షంపై విషం కక్కి పిచ్చి మందును వెనకేసుకొచ్చింది మీరు కాదా? ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రం నుంచి తరిమేసి, మీ వాళ్ళ డిస్టిలరీల నుంచే అడ్డమైన బ్రాండ్ల మద్యాన్ని కొనిపించి అభాగ్యుల జీవితాలతో మృత్యు క్రీడలాడింది మీ ప్రభుత్వం కాదా? మందు బాబుల గొంతుల్లో గరాటాలు పెట్టి గరళం పోసిన మీ పైసా చికత్వం అంతటితో ఆగకుండా,భవిష్యత్తులో వచ్చే మద్యం ఆదాయాన్ని కూడా తనఖా పెట్టి, రూ.40 వేల కోట్ల రుణాలను తెచ్చింది మీ ప్రభుత్వం కాదా?మీ హయాములో పిచ్చిమందు విక్రయాల విలువ ఏకంగా 44 శాతం పెరిగింది నిజం కాదా?మద్యం తయారీ, సరఫరా, అమ్మకం అన్నీ మీ వాళ్ళ పరం చేసి, బార్ల సంఖ్యను పెంచి, వాక్ ఇన్ స్టోర్లు తెరిచి, బెల్టుషాపుల దందా కొనసాగించి, బార్లు, బెల్టు షాపుల్లో అధిక ధరలతో అనధి కారికంగా దోచుకొన్నది రూ. 30 వేల కోట్లని సమాచారం దీనికి సమాధానం చెప్పే ధైర్యం ఉన్నదా మీకు? .

నకిలీ మద్యం బారిన పడిన వారి ఆరోగ్యం వేగంగా క్షీణించి ప్రాణాలు కోల్పోయారు. మద్యం తాగే అలవాటున్నా సరే, కాలేయం దెబ్బ తినాలంటే కనీసం 10 నుండి15 ఏళ్లు పడుతుంది. కానీ రాష్ట్రం లోమద్యం తాగే అలవాటున్నవారికి నాలుగున్నరేళ్లలోనే కాలేయం పాడైపోయింది. ఆంధ్రప్రదేశ్లో లభించే నాసిరకం మద్యం వల్లే ఇంత త్వరగా కాలేయం పాడైపోయిందని బాధితులు,వారి కుటుంబసభ్యులు వాపొయ్యారు.మద్యానికి బలై పోయింది నీరు పేదలే. మద్యం అలవాటు మానుకోలేక.. వారు కోరుకునే ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించక తప్పనిసరి పరిస్థితుల్లో అందుబాటులో ఉన్నమద్యాన్ని తాగి పేద, మధ్యతరగతి వారే చివరికి సమిధలు అయ్యారు. నెలల వ్యవధిలోనే ఆరోగ్యం క్షీణించిపోయి ప్రాణాలు కోల్పోయ్యారు. బాధితుల్లో యువత కూడా ఎక్కువగా ఉండటం బాధాకరం.యువత మొదట్లో మద్యం సరదాగా మొదలు పెట్టి తర్వాత దానికి బానిసలై పోతున్నారు. మత్తూ చాలక గంజాయి వంటి మాదకద్రవ్యాల వైపు మళ్లారు.

జగన్ రెడ్డి అయిదేళ్ళ పాలనలో కాలకూట విషం మద్యం తాగి దాదాపు పదిలక్షల మంది రోగాల బారిన పడ్డారు. విషతుల్యమైన బ్రాండ్లన జనం మీదకు వదలడంతో ఆరోగ్యం దెబ్బతిని వైద్య ఖర్చుల రూపేణా అభాగ్యులు నష్టపోయింది రూ.40వేల కోట్లని సమాచారం.రాష్ట్రంలో మద్యం సేవించేవారు సుమారు 40లక్షల మంది ఉంటే అందులో 30లక్షల మంది మద్యానికి బానిసలయ్యారు .రాష్ట్రంలో రోజూ తాగేవారు 30లక్షల మంది ఉంటారు. రోజూ తాగే వారిని ప్రాతిపదికగా తీసుకుంటే రోజుకు రూ.270 చొప్పున నెలకు రూ.81కోట్లు అవుతుంది. జగన్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రూ.30 వేల కోట్ల మద్యం అమ్మేలా ప్రభుత్వం బడ్జెట్లో అంచనాలు వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.28,108 కోట్ల విలువైన మద్యాన్ని వైసీపీ ప్రభుత్వం విక్రయించింది. జగన్ ప్రభుత్వానికి మందు బాబులు కొండంత అండగా నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ప్రభుత్వంలోనూ రూ.లక్ష కోట్ల మద్యం అమ్మకాలు అనే మాట వినలేదు. కానీ వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.లక్షన్నర కోట్ల మద్యం విక్రయించి రికార్డు సృష్టించింది. షాపుల సంఖ్య తగ్గింపు, ధరల పెంపు వంటివి ప్రజల్ని మభ్య పెట్టడానికేనని రికార్డు మద్యం అమ్మకాల ద్వారా తేలిపోయింది. ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రూ.3 లక్షల కోట్ల వరకూ వివిధ సంక్షేమ పథకాల కింద ప్రజల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు చెబుతుంటే, అందులో రూ.లక్ష కోట్లు కోట్లు ఒక్క మద్యం రాబడి పైనే జగన్ ప్రభుత్వం సమీకరించింది. పేదలు రోజంతా కష్టపడి రూ.500 సంపాదిస్తే అందులో సగానికి పైగా మందుకే ఖర్చు పెట్టారు ప్రజలు.నాటుసారా తాగితే ఎక్కువ, లిక్కర్ తాగితే తక్కువ ప్రమాదం అంటూ తన మద్యం విధానాన్ని అడ్డగోలుగా అసెంబ్లీలోనే సమర్థించుకొన్న జగన్ రెడ్డి ఈ రోజు కూటమి ప్రభుత్వ మద్యం విధానాన్ని విమర్శించడం గురివింద సామెతను గుర్తు చేస్తుంది.జగన్ రెడ్డి సారథ్యంలోని మద్యం మాఫియా ఎంతటి సామాజిక విధ్వంసం సృష్టించిందో కళ్ళకు కడుతున్నా మద్యం పై శుభాషితాలు, నీతులు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా అంటున్నారు ప్రజలు.

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పురోగమిస్తున్న భారత్

■ ప్రోత్సాహకాలు, విస్తృత అవకాశాలు మరిన్ని అవశ్యం ■ గత 24 ఏళ్లల్లో 12.59 బిలియన్ డాలర్ల సంచిత ఎఫ్‌డిఐ ఈక్విటీ ఇన్‌ఫ్లో ■ వ్యవసాయ ఉత్పత్తిని ఏకీకృతం చేయడానికి మెగా ఫుడ్ పార్క్ ■ గత పదేళ్లలో పెరిగిన ఎగుమతి ప్రాసెస్డ్ ఫుడ్ వాటా ■ 52 సంబంధిత గ్రీన్ ప్రాజెక్ట్‌లకు కేంద్రం ఆమోదం



- డా. సునీల్ కుమార్ పోతన
9985011936

భారత ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన ఆర్థిక మూలస్తంభం ఆహార ప్రాసెసింగ్ రంగం. మారుతున్న జనాభా, జీవనశైలి, శ్రామిక శక్తి లభ్యత, మెరుగైన రవాణా, నాణ్యత, భద్రతపై వినియోగదారులకు అవగాహన పెంచడంతో ఈ రంగం ఎంతో అభివృద్ధి చెందుతోంది. 2024 క్యాలెండర్ సంవత్సరంలో 90 లక్షల ఉద్యోగాలను కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉంది. గడిచిన పదేళ్లలో ఎగుమతి చేయబడిన ప్రాసెస్డ్ ఫుడ్ వాటా 13 శాతం నుండి 23 శాతానికి పెరిగింది. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచంలో భారత్ 6వ స్థానంలో ఉంది. వంద శాతం విదేశీ పెట్టుబడులకు భారత దేశంలో అవకాశం ఉంది. భారత రిటైల్ మార్కెట్ విలువ 2025 నాటికి 1.3ట్రిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ 30 జూన్ 2024 నాటికి 41 మెగా ఫుడ్ పార్క్‌లు, 399 కోల్డ్ చైన్ ప్రాజెక్ట్‌లు, 76 ఆగ్రో-ప్రాసెసింగ్ క్లస్టర్‌లు, 588 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 61 బ్యాక్‌వర్డ్, ఫార్వర్డ్ లింకేజ్ ప్రాజెక్ట్‌ల సృష్టి, 52 సంబంధిత గ్రీన్ ప్రాజెక్ట్‌లను ఆమోదించింది. 2024-25 బడ్జెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు మొత్తం బడ్జెట్ రూ. 3290 కోట్లు కేటాయించింది. 2024 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల కంటే ఇది 13 శాతం ఎక్కువ. మొత్తం బడ్జెట్‌లో రూ. 2,173కోట్లు ను ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహక పథకం (పి ఎల్ ఎస్ ఎఫ్ పి ఐ సహా కేంద్ర పథకాలు, ప్రాజెక్టుల కోసం కేటాయించింది. రూ.879 కోట్ల ను ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ ఫార్మలైజేషన్‌తో సహా కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేటాయించబడింది. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ఆటోమేటిక్ రూట్‌లో వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తుంది. ఏప్రిల్ 2000 - మార్చి 2024 మధ్య అంటే గత 24 సంవత్సరాల్లో 12.59 బిలియన్ డాలర్ల సంచిత ఎఫ్‌డిఐ ఈక్విటీ ఇన్‌ఫ్లోను ఆకర్షించింది. రైతులు, ప్రాసెసర్‌లు, రిటైలర్‌లను కలిసి మార్కెట్‌తో వ్యవసాయ ఉత్పత్తిని ఏకీకృతం చేయడానికి మెగా ఫుడ్ పార్క్ (ఎం ఎఫ్ పి) పథకాన్నిప్రారంభించబడింది. ఈ పథకం క్లస్టర్ విధానాన్ని అనుసరిస్తుంది. అగ్రి/హార్టికల్చరల్ జోన్‌లలో ఆధునిక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేస్తుంది. ప్రతి పార్క్‌లో సేకరణ కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ చెయిన్‌లు వంటి సప్లై చైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు వ్యవస్థాపకుల కోసం అభివృద్ధి చేసిన ప్లాట్‌లు ఉంటాయి. మెగా ఫుడ్ పార్క్ పథకం కింద 41 ప్రాజెక్ట్‌లు ఆమోదించబడ్డాయి. వాటిలో డిసెంబర్ 2023 నాటికి పని చేస్తున్నాయి. మరికొన్ని పురోగతిలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఐదు మెగా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో మూడు, తెలంగాణాలో రెండు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ కోసం ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ను మార్చి 2021లో ప్రారంభించింది. రూ. 10,900 కోట్లు బడ్జెట్‌తో 2021-22 నుండి 2026-27 వరకు ఈ పథకం కొనసాగుతుంది. తయారీని ప్రోత్సహించడం, వినూత్న/సేంద్రీయ చిన్న మధ్య తరహా ఉత్పత్తులను ప్రోత్సహించడం, అంతర్జాతీయంగా భారతీయ బ్రాండ్‌లను ఆమోదించడం లక్ష్యంగా ఉంది.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్-హార్వెస్ట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సి పి హెచ్ ఈ టి) సంస్థ సి పి హెచ్ ఈ టి - ఐ ఐ ఎఫ్ ఏ 2024 - ఆగ్రో-ప్రాసెసింగ్ - ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్ ఫెయిర్ ను 2024 అక్టోబర్ 3 నుండి 5 మధ్య నిర్వహించింది. వ్యవసాయ-ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, వ్యవస్థాపకుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి కీలక వేదికగా నిలిచింది. పోస్ట్-హార్వెస్ట్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో భారత వ్యవసాయ పరిశోధన మండలి - సి పి హెచ్ ఈ టి అగ్రగామిగా ఉంది.

(మిగతా రేపటి సంచికలో)

# సర్కారు భూమి గజం 100రూ. లకేనా?

■ పెద్దల గెద్దలకు కేటాయింపులు ఎంతవరకు సమంజసం ■ పేదల ప్రాథమిక హక్కులనే హరించిన గత ప్రభుత్వాలు ■ డబ్బున్నోళ్లు ఇలా తీసుకోవడం సరైనదేనా? ■ మరి పేదోనికి కారుచౌకగా స్థలమిచ్చే పరిస్థితి ఏది...? ■ 2030 నాటికి 57.5 కోట్లమంది నిరు పేదలుగానే మిగిలిపోతారని అంచనాలు

మన్నారం నాగరాజు
95508 44433

(నిన్నటి సంచిక తరువాయి)

కానీ, తన పార్టీకి కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాల్లో ఆఫీ సుల నిర్మాణం కోసం ఇష్టారీతిన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించు కున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల విలువైన భూములను ప్రభుత్వం బీఆర్ఎస్ కు అప్పనంగా కట్టబెట్టింది. కేటాయించిన జాగాకే పరిమితం కాని గులాబీ లీడర్లు.. పార్టీ ఆఫీసులను ఆనుకుని ఉన్న స్థలాలను కూడా ఆక్రమించుకొని భూదందా చేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. హైదరాబాద్లోని బంజారాహిల్స్ పార్టీ ప్రధాన కార్యాలయం ఇప్పటికే ఒక బిల్డింగ్ ఉండగా, హైదరాబాద్ జిల్లా ఆఫీస్ కోసం బంజారాహిల్స్లోనే రూ.150 కోట్ల విలువైన స్థలాన్ని కారుచౌకగా కట్టబెట్టుకున్నారు.

అంతటితో ఆగకుండా 'భారత్ భవన్' పేరుతో ఒక ఎక్సలెన్సీ సెంటర్కు కోకాపేటలో రూ.550 కోట్ల విలువైన స్థలాన్ని కేవలం రూ.37 కోట్లకే తీసుకున్నారు. అక్కడా భారీ భూదందాకు గులాబీ నేత లు తెరతీశారు. ఇప్పుడు బీఆర్ఎస్కు రూ. వెయ్యి కోట్ల విలువైన సొంత భూములు (మార్కెట్ రేటు ప్రకారం) ఉన్నాయి. ఇందులో రూ.900 కోట్లకు పైగా విలువైన భూములు గులాబీ పార్టీ పవర్లోకి వచ్చిన తర్వాత సొంతం చేసుకున్నవే. అధికార దండం తమ చేతుల్లోనే ఉండటంతో దాదాపు అన్ని జిల్లాల్లో గజం రూ.100 చొప్పున హాట్ కేకుల్లాంటి స్థలాలను పార్టీ ఆఫీసుల పేరిట తీసుకున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ ఆఫీస్ నిర్మాణానికి బంజారాహిల్స్లోని రోడ్ నెంబర్ 12 లో ఎకరం స్థలం కేటాయించారు. ఇప్పుడున్న తెలంగాణ భవన్ ఆ స్థలంలో నిర్మించిందే. తెలంగాణ ఉద్యమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసేందుకు, నిధులు కూడబెట్టేందుకు 'గులాబీ కూలీ' చేసిన పార్టీ అధినేత కేసీఆర్... 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే ధనిక పార్టీల్లో ఒకటిగా అవతరించింది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో సొంత ఆఫీస్ బిల్డింగులున్న పార్టీ కూడా బీఆర్ఎస్సే. ఇదంతా కేవలం తొమ్మిదేండ్ల వ్యవధిలోనే



సాధ్యమైందంటే అతిశయోక్తి కాదు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలన వికేంద్రీకరణ పేరుతో పది జిల్లాలను 33 జిల్లాలు చేశారు అప్పటి సీఎం కేసీఆర్. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ ఆఫీసులు ఉన్నట్టే గులాబీ పార్టీకి ఆఫీస్ ఉండాలని కేసీఆర్ నిర్ణయించారు. 33 జిల్లాల్లో దాదాపు ఎకరం చొప్పున ప్రభుత్వ భూములను పార్టీ ఆఫీస్కు కట్టబెట్టారు. మార్కెట్లో రూ. కోట్ల విలువ చేసే స్థలాలను రూ.లక్షలకే ధారా దత్తం చేశారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్లోనే పార్టీ స్టేట్ హెడ్ క్వార్టర్స్ ఉండగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్.12లో రూ. 150 కోట్ల విలువైన స్థలాన్ని హైదరాబాద్ జిల్లా ఆఫీసు కోసం అప్పగించారు. హన్మకొండ జిల్లా ఆఫీస్ను వరంగల్ నగర నడిబొడ్డు బాల సముద్రంలో నిర్మించారు. ఖమ్మం రోడ్డులోని నాయుడు పంపు వద్ద వరంగల్ జిల్లా ఆఫీస్ నిర్మాణానికి కొన్ని రోజుల కిందటే ఏడాది కేటీ ఆర్ శంకుస్థాపన చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లోనూ పార్టీ ఆఫీస్ల కోసం విలువైన స్థలాలే ఇచ్చారు. జిల్లాల ఆఫీసుల కోసం మొత్తం 33 జిల్లాల్లో స్థలాలు కేటాయించగా ఇందులో సగానికిపైగా భవనాల నిర్మాణం పూర్తయింది. కాగా, హైదరాబాద్లోని కోకాపేటలో 'భారత్భవన్' పేరుతో నిర్మించే రీసెర్చ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్కి కేసీఆర్ గతంలో భూమి పూజ చేశారు. రూ. 550 కోట్ల విలువైన ఈ స్థలాన్ని గులాబీ పార్టీకి అత్యంత చవకగా కట్టబెట్టారు. 15 అంతస్తుల్లో అధునాతన సాంకేతికతతో ఇక్కడ బిల్డింగ్ నిర్మిస్తున్నారు.

**గజం... వంద రూపాయలకే! :** జిల్లా కేంద్రాల్లో అత్యంత విలువైన భూములను బీఆర్ఎస్ ఆఫీసుల కోసం గజం రూ.100 చొప్పున అంటే ఎకరాకు కేవలం రూ. 4 లక్షల 84 వేలకు కేటాయించుకున్నారు. జిల్లా కేంద్రాలన్నీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లే కావడంతో ప్రస్తుతం ఆయా చోట్లబహిరంగ మార్కెట్లో ఎకరా రూ. 3 కోట్ల నుంచి 30 కోట్ల దాకా పలుకుతున్నది. కేవలం హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లోనే కాదు యావత్ తెలంగాణలో ఎక్కడా%ౌ% పల్లెటూరిలో కూడా గజం రూ. 100 అయితే రాదు ఇప్పుడు. ఒక్కో దగ్గర ఒక్కో రేటు ఉన్నప్పటికీ సర్కారు మాత్రం దాదాపు అన్ని చోట్ల గజానికి రూ.100 చొప్పున కేటాయించుకుంది. మొత్తంగా 33 జిల్లాల ఆఫీసుల కోసం రూ. 469 కోట్ల విలువైన సుమారు 34 ఎకరాల భూమిని అగ్గువ ధరకు తీసుకున్నారు. ఈ భూముల కేటాయింపులో సర్కారుఅన్ని నిబంధనలను ఉల్లంఘించింది.రాష్ట్రంలో అసైన్డ్ భూములు అమ్మడం, కొనడం నేరం. కానీ మహబూబాబాద్, యాదాద్రి, కామారెడ్డి లాంటి పలు జిల్లాల్లో అసైన్డ్ భూములను బీఆర్ఎస్ ఆఫీసుల కోసం కేటాయించుకున్నారు. జగిత్యాల, నిజామాబాద్ ఆఫీసుల కోసం ఎస్సారెస్పీ భూములను, ఖమ్మం ఆఫీసు కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు భూములను, నిర్మల్లోనైతే దళితులకు కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ భూములను తీసుకున్నారు. వరంగల్, హనుమకొండ ఆఫీసుల కోసం అత్యంత విలువైన కుడా భూములను, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్,మహబూబాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కార్పొరేషన్భూములనుకేటాయించుకోయం సమంజసమేనా? సమరం చేసిన సర్కారు నడిపిన ప్రభుత్వ పెద్దకు ఈ చర్యలన్నీ సబబేనా అన్నది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సవాలక్ష మెదళ్ళను తొలుస్తున్న ప్రశ్నలు. జవాబు వస్తుందంటారా?

# ఎన్నికల బరిలోకి జన్ సురాజ్ పార్టీ

● బీహార్ తరారీ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ ● అభ్యర్థిగా ఆర్మీ మాజీ వైస్ చీఫ్ కృష్ణ సిన్హా ● మరో మూడు స్థానాల ఉప ఎన్నికలకు త్వరలోనే అభ్యర్థుల ప్రకటన ● పాట్నా మీడియా సమావేశంలో ప్రశాంత్ కిషోర్ వెల్లడి

పాట్నా: రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ పార్టీ జన్ సూరాజ్, బీహార్లో తొలిసారి పోటీకి సిద్ధమైంది. తరారీ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికకు ఆర్మీ మాజీ వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ కృష్ణ సిన్హాను అభ్యర్థిగా బుధవారం ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిషోర్ మీడియాతో మాట్లాడారు. అక్రమ ఇసుక తవ్వకాలు, ఇతర మాఫియాకు పర్యాయపదంగా మారిన తరారీ స్థానంలో ఆర్మీ స్టాఫ్ ఏకైక వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సిన్హా అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం గర్వకారణమని అన్నారు. వచ్చే నెలలో జరుగనున్న మరో మూడు స్థానాల ఉప ఎన్నికలకు కూడా తమ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జన్ సూరాజ్ పార్టీ అభ్యర్థి లెఫ్టినెంట్ జనరల్ సింగ్ మాట్లాడారు. అగ్నివీర్ పథకం పట్ల తాను సంతోషంగా లేనని అన్నారు. రెండేళ్ల కిందట దీనిని రూపొందించినప్పుడు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. సొంత ప్రాంతమైన తరారీపై తనకున్న ప్రేమ వల్ల హాయిగా గడిచిపోతున్న జీవితాన్ని వదులుకున్నట్లు వివరించారు. మరోవైపు ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో భాగమైన సీపీఐ(ఎంఎల్) నేత సుదామ ప్రసాద్ లోక్సభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో భోజ్పూర్ జిల్లాలోని తరారీ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.



# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

● మొదటి క్రియాశీల సభ్యుడిగా ప్రధాని మోడీ ● దేశ వ్యాప్తంగా యాక్టివ్ మెంబర్షిప్ క్యాంపెయిన్ ● తొలిరోజే 47లక్షల మంది సభ్యత్వ నమోదు ● యూపీ, ఎంపీలలో కోటి మంది చొప్పున సభ్యులు ● ప్రజాస్వామ్య ప్రక్రియలను అనుసరించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది ● ప్రధాని నరేంద్ర మోడీ

ఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. మొదటి క్రియాశీల సభ్యునిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ఎన్డీయే కూటమి.. అధికారంలోకి వచ్చింది. దీంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దీని తర్వాత వచ్చిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోను మంచి ఫలితాలను సాధించిన బీజేపీ.. దేశవ్యాప్తంగా మెంబర్షిప్ డ్రైవ్ ను ప్రారంభించింది. ఈ రోజు కేంద్ర కేబినెట్ సమావేశానికి ముందు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో.. ఢిల్లీలో ప్రధాని మోడీ చేతుల మీదుగా బీజేపీ 'యాక్టివ్ మెంబర్షిప్ క్యాంపెయిన్'ని ప్రారంభించారు. నేటి నుంచే దేశవ్యాప్తంగా ఈ 'యాక్టివ్ మెంబర్షిప్ క్యాంపెయిన్' పెద్దఎత్తున నిర్వహించేందుకు బీజేపీ సిద్ధం అయింది. ఈ చొరవ పార్టీని అట్టడుగు స్థాయిలో బలోపేతం చేయడం, జాతీయ ప్రగతికి పార్టీ కార్యకర్తల నుండి సమర్థవంతమైన సహకారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సభ్యత్వ డ్రైవ్ గణనీయమైన భాగస్వామ్యాన్ని చూసింది. తొలిరోజే 47 లక్షల మంది సభ్యులు నమోదు చేసుకున్నారు. సెప్టెంబర్ 2 నుండి



సెప్టెంబర్ 25 వరకు ప్రారంభ దశలో, ఆరు కోట్ల మంది సభ్యులు చేరారు. అలాగే ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలు గరిష్ట స్థాయిలో ఒక్కో కోటి మందికి పైగా కొత్త సభ్యులను కలిగి ఉన్నాయి. ఇది పార్టీ తోపాటు దాని నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలను సక్రమంగా అనుసరించేందుకు బీజేపీ కట్టుబడి ఉందని మోడీ ఉద్ఘాటించారు.

# ఉద్యోగులకు మోడీ దీపావళి గిఫ్ట్

● 48లక్షల ప్రభుత్వ ఉద్యోగులు.. 67లక్షల మంది పెన్షనర్ల కు డీఏ పెంపు ● 50శాతం నుంచి 53 శాతానికి పెరిగిన డీఏ రేటు ● పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం ● కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్నెస్ అలవెన్స్ 3శాతం పెంచేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు బుధవారం కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్నెస్ అలవెన్స్ రేటు 50శాతం నుంచి 53శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షన్లు ఉన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరుల సమావేశంలో డీఏ పెంపుపై ప్రకటన చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మిక సంఘాల నేతలు ఆలస్యం చేయకుండా డీఏను పెంచాలని సెప్టెంబర్ 30న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్కు లేఖ రాశారు. సాధారణంగా అక్టోబర్ మొదటివారంలో డియర్నెస్ అలవెన్స్, డియర్నెస్ రిలీఫ్ పెంపుదల జరుగుతుందని తెలిపారు. ఈ సారి దసరా పండుగకు సైతం డీఏ పెంపుపై ప్రకటన చేయలేదు.

**ఉద్యోగులకు డీఏ ఎంత పెరుగుతుంది:** ఒక ఉద్యోగి బేసిక్ వేతనం రూ.18వేలు ఉంటే.. 53శాతం డియర్నెస్ అలవెన్స్ ప్రకారం.. సదరు ఉద్యోగి వేతనం ప్రతినెలా దాదాపు రూ.54. వరకు పెరుగుతుంది. ఉద్యోగి బేసిక్ వేతనం రూ.25వేలు నెలకు రూ.750 బెనిఫిట్ లభిస్తుంది. కార్మికుడి మూలవేతనం రూ.35వేలు అయితే నెలకు రూ.1050 అదనంగా చెల్లించనున్నారు. రూ.52వేల బేసిక్ జీతం అందుకుంటే కార్మికులకు.. డీఏ పెంపుతో నెలకు రూ.1,560 అదనంగా ప్రయోజనం పొందుతారు. రూ.లక్ష బేసిక్ వేతనం ఉంటే ఉద్యోగి అకౌంట్లో నెలకు రూ.3వేలకుపైగా అదనంగా జమ అవుతుంది. సాధారణంగా డీఏ, డీఆర్ రేట్స్ పెంపు ప్రకటన సెప్టెంబర్లో జరుగుతుంది. అయితే, డీఏ పెంపును అక్టోబర్లోనూ ప్రకటించిన సందర్భాలున్నాయి. అక్టోబర్ 3న జరిగిన కేంద్రమంత్రివర్గ సమావేశంలో రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్ను కేంద్రం ప్రకటించింది. రైల్వే ఉద్యోగులకు రూ.2029కోట్ల బోనస్ను ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ నెల 9న జరిగిన కేబినెట్ సమావేశంలో డీఏ ప్రకటిస్తారని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆశించారు. సెప్టెంబర్ 30న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్బీ యాదవ్ కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాశారు. ఆర్థిక మంత్రికి రాసిన లేఖలో డియర్నెస్ అలవెన్స్ , డియర్నెస్ రిలీఫ్ గడువు జూలై ఒకటిన ముగియనుందని.. సాధారణంగా సెప్టెంబర్లో చివరి వారంలో డీఏ పెంపు ప్రకటన ఉంటుందని ఉద్యోగ సంఘాల నేత ఎస్బీ యాదవ్ పేర్కొన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ఉద్యోగులకు మూడునెలల బకాయిలు చెల్లించారు. ప్రభుత్వం డియర్నెస్ అలవెన్స్ను 3 శాతం పెంచిన తర్వాత ఉద్యోగుల జీతం ఎంత పెరుగుతుందో తెలుసుకుందాం.. ఒక ఉద్యోగి ప్రాథమిక వేతనం రూ. 55,200 అయితే, ప్రస్తుతం అతని డియర్నెస్ అలవెన్స్ 50 శాతం రూ. 27,600. అయితే డీఏ 53 శాతానికి పెరిగితే, వారి డియర్నెస్ అలవెన్స్ రూ.29,256కి పెరుగుతుంది. అంటే ఉద్యోగుల జీతం రూ.29,256 %-% రూ.27,600 = రూ.1,656 పెరుగుతుంది. మోడీ ప్రభుత్వం పెంచిన డియర్నెస్ అలవెన్స్ తర్వాత, ఇప్పుడు కేంద్ర ఉద్యోగులకు కూడా మూడు నెలల బకాయిలు వస్తాయి .

# హర్యానా సీఎంగా నయబ్ సింగ్

● నేడు ప్రమాణ స్వీకారం ● గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన అమిత్‌షా ● ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా వినతి ● హాజరుకానున్న ప్రధాని మోడీ



చండీగఢ్: హర్యానా లో బీజేపీ ప్రభుత్వం మరి కొద్ది గంటల్లో కొలువుతీరనుంది. ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీని రెండోసారి ముఖ్యమంత్రి కొనసాగించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం, ఇందుకు అనుగుణంగా బీజేపీ శాసనసభా పక్షం బుధవారం ఉదయం జరిపిన సమావేశంలో ఆయన పేరును ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఆ వెంటనే కేంద్ర పరిశీలకునిగా వెళ్లిన అమిత్ షా నయబ్ సింగ్ సైనీ రాజ్భవన్కు చేరుకుని గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. సైనీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సావిత్రి జిందాల్, దేవేంద్ర కద్యాన్, రాజేష్ దూన్లు కూడా గవర్నర్ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందంలో ఉన్నారు.

దీనికి ముందు, పంచకులలో జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభ పక్ష నేతగా నయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్ విజ్లు సీఎం అభ్యర్థిగా సైనీ పేరును ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. దీంతో హర్యానా ముఖ్యమంత్రిగా రెండోసారి సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

# పాక్ గడ్డపైనే షెహబాజ్ ప్రభుత్వానికి భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వార్నింగ్

● ఉగ్రవాదం..వేర్పాటువాదం..తీవ్రవాదంపై భారత వైఖరి స్పష్టం
● ముందు మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి
● ఈ మూడు చెడులను ఎదుర్కోవాలని షాంఘై సదస్సులో పిలుపు



ఇస్లామాబాద్: పాకిస్థాన్లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ సదస్సు లో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. "సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదు" అని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. "ఇస్లామాబాద్లో జరిగిన ఎస్సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్సీఓ స్పందించాలి" అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పూల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాగా..ఎస్సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్లో పర్యటించారు.

# నైజీరియాలో పేలిన ఆయిల్ ట్యాంకర్

● 94 మంది దుర్మరణం



జిగావా: నైజీరియాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. ఆయిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 94 మంది దుర్మరణం చెందారు. జిగావా రాష్ట్రంలో స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పోలీస్ ప్రతినిధి లావన్ ఆదమ్ పేర్కొన్నారు. హైవేపై ట్యాంకర్ వెళ్తున్న సమయంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బోల్తాపడిందని పేర్కొన్నారు. వాహనం బోల్తాపడ్డ ట్యాంకర్ నుంచి ఇంధనం తీసుకువెళ్లేందుకు స్థానికులు పెద్ద ఎత్తున రావడంతో పేలుడు సంభవించిందని పేర్కొన్నారు. గత ఆదివారం నైజీరియాలో ఆయిల్ ట్యాంకర్ పేలడంతో 48 మంది మృతి చెందినట్లు ఆ దేశ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఏజెన్సీ పేర్కొంది. వాస్తవానికి నైజీరియాలో సరుకు రవాణాకు రైల్వే వ్యవస్థ లేవు. రహదారులపై ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. నైజీరియాలోని ఫెడరల్ రోడ్ సేఫ్టీ కార్ప్స్ ప్రకారం.. 2020లో మాత్రమే 1,531 గ్యాసోలిన్ ట్యాంకర్ ప్రమాదాలు జరిగాయి. ఫలితంగా 535 మంది ప్రాణాలు కోల్పోగా.. 1,142 మంది గాయపడ్డారు.

# లెబనాన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

● మేయర్ సహా 15మంది మృతి



బీరుట్: దక్షిణ లెబనాన్లోని ఖనా నగరంపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. ఈ దాడుల్లో మేయర్తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. "పౌరుల నివాస స్థలాల మధ్య ఉన్న హెజ్బొల్లా మిలిటెంట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడటంతో మేయర్ సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15మృతదేహాలను వెలికి తీశాం. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి" అని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది. ఆదివారం దక్షిణ లెబనాన్లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాల(యూనిఫిల్)పై ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) చేసిన దాడుల్లో 15మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. ప్రమాదకర ప్రాంతాల నుంచి, హెజ్బొల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్పై భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 250మందికి పైగా హెజ్బొల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. వీరిలో 21మంది కమాండర్లు ఉన్నట్లు తెలిపింది. మొత్తంగా హెజ్బొల్లాకు సంబంధించి సైనిక సామర్థ్యాలను భారీగా దెబ్బతీశామని.. అయినప్పటికీ ఇజ్రాయెల్పై దాడి చేసే సామర్థ్యాలు వారివద్ద ఉన్నట్లు చెప్పింది. ఇజ్రాయెల్లోని బిన్యామినా ప్రాంతంలోని సైనిక స్థావరమే లక్ష్యంగా ఇటీవల హెజ్బొల్లా భీకర డ్రోన్ దాడి చేసింది. ఆ దాడుల్లో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారు. 60 మందికిపైగా గాయపడ్డారు.లెబనాన్లో ఐడీఎఫ్ గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత హెజ్బొల్లా చేసిన అతిపెద్ద దాడి ఇది.

# గంగా నదిపై భారీ రైలు-రోడ్డు బ్రిడ్జి

● వారణాసి వద్ద భారీ నిర్మాణం ● రైళ్లు, ట్రక్కులు, కార్లు నడిచేవిధంగా బ్రిడ్జి ● వంతెనపై 4 రైల్వే ట్రాక్లు, 6-లేన్ల హైవే ● అంచనా వ్యయం రూ.2,642 కోట్లు ● రెండేళ్లలో డీపీఆర్ రెడీ ● ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



ఢిల్లీ: ప్రపంచంలోనే అతి పురాతన నగరం వారణాసిలో అతిపెద్ద రైలు-రోడ్డు వంతెనను నిర్మించనున్నారు. ఈ వంతెనపై ట్రక్కులు, రైళ్లు, కార్లు నడిచే విధంగా నిర్మాణం సాగనుంది. గంగా నదిపై రైలు-రోడ్డు వంతెనతో సహ మల్టీట్రాకింగ్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ వంతెన త్తరప్రదేశ్లోని రెండు జిల్లాలను కలుపుతుంది. ఈ నిర్మాణం వలన లాజిస్టిక్స్ ఖర్చులు కూడా తగ్గుతాయి. ఈ వంతెన ద్వారా ప్రయాణం సాగిస్తే వాహనాలు, ట్రక్కులు, రైళ్లలో ఉపయోగించే డీజిల్ కూడా ఆదా అవుతుందని అంచనా. ప్రాజెక్టు డీపీఆర్ రెండేళ్లలో సిద్ధమవుతుంది. ఈ రైలు-రోడ్డు వంతెన బనారస్లోని గంగా నది రెండు తీరాలను కలుపుతుంది. ఈ రైలు-రోడ్డు వంతెన 4 రైల్వే ట్రాక్లను కలిగి ఉంటుంది. ఈ వంతెనపై 6-లేన్ల హైవే నిర్మించనున్నారు. ఈ వంతెన ఉత్తరప్రదేశ్లోని వారణాసి, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అనే రెండు జిల్లాలను కలుపుతుందని కేబినెట్ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే గంగా నదిపై ఉన్న మాల్వియా వంతెన పక్కనే ఈ కొత్త వంతెనను నిర్మాణం చేపట్టనున్నారు. మాల్వియా బ్రిడ్జి దేశంలోనే అత్యంత పురాతనమైన వంతెన. ఇది 137 సంవత్సరాల నాటిది. పాత మాల్వియా వంతెన దగ్గరగా కొత్త వంతెన రానుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,642 కోట్లు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రద్దీ తగ్గుతుంది. ఈ వంతెన నిర్మాణం రెండు అంతస్తులతో ఉంటుంది. మొదటి అంతస్తులో నాలుగు రైల్వే ట్రాక్లు ఉంటాయి. వందే భారత్ రైలు నుంచి లాజిస్టిక్స్ రైలు కూడా ఈ వంతెనపై ప్రయాణించే విధంగా నిర్మాణం జరుగుతుంది. మరోవైపు రెండో అంతస్తులో 6 లైన్ల రహదారిని నిర్మించనున్నారు. రోడ్డు-కమ్-ట్రైన్ వంతెనపై అదనంగా 24 మిలియన్ టన్నుల కార్గో తరలించే విధంగా నిర్మాణం సాగుతుందని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**పెరగనున్న ఉపాధి అవకాశాలు:** ఈ ప్రాజెక్టు వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి సమాచారం ఇచ్చారు. ఈ వంతెన నిర్మాణంలో దాదాపు 10 లక్షల పనిదినాలు ఉండనున్నాయని.. దీని ద్వారా ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. అంతేకాదు ఉత్తరప్రదేశ్లోని 2 జిల్లాలను కవర్ చేసే ఈ ప్రాజెక్ట్ భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్వర్కు దాదాపు 30 కిలోమీటర్ల మేర పెంచుతుంది.ఈ వంతెన కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రవాణా ఖర్చుని కూడా తగ్గిస్తుంది. సమాచారం ప్రకారం ఈ వంతెన %జూ%2 ఉద్గారాలను (149 కోట్ల కిలోగ్రాములు) తగ్గించడంలో సహాయపడుతుంది. అంటే ఇది 6 కోట్ల చెట్లను నాటడానికి సమానం.

# కశ్మీర్ సీఎంగా ఒమర్ ప్రమాణ స్వీకారం

● హాజరైన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక ● ప్రస్తుతానికి ప్రభుత్వంలో చేరడం లేదు ● బయటి నుంచే మద్దతు ఇస్తాం ● కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ తారిఖ్ హమీద్ ● ఒమర్ అబ్దుల్లాతో కలిసి పని చేస్తామంటూ ప్రధాని మోడీ ట్వీట్



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. సురిందర్ కుమార్ చౌదరీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్సీ శాసనసభాపక్ష నేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్సీతోపాటు కాంగ్రెస్ నుంచి ఎల్జీకి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించడంతో ఈ కార్యక్రమం జరిగింది. "ప్రస్తుతానికి మేం జమ్మూకశ్మీర్లోని నూతన ప్రభుత్వంలో చేరడం లేదు. జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆ హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోడీ ప్రచార సభల్లో పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. దాంతో మేం సంతోషంగా లేము. అందుకే ప్రస్తుతానికి మేం ప్రభుత్వంతో చేరడం లేదు. ఆ విషయంలో మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని జమ్మూకశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా వెల్లడించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ మూడు మంత్రి పదవులు ఆశించినట్టుగా తెలుస్తోంది. అయితే ఎన్సీ మాత్రం ఒకటే ఇచ్చేందుకు ముందుకువచ్చిందని సమాచారం. దాంతో ప్రస్తుతానికి బయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, తమ రెండు పార్టీల మధ్య అంతా బాగానే ఉందని ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే వెల్లడించారు.

**అసంపూర్తిగా ఫీలయ్యా:** జమ్మూకశ్మీర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఒమర్ అబ్దుల్లాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర హోదా లేకుండానే కశ్మీరులో ప్రభుత్వం ఏర్పాటు కావడాన్ని తాను అసంపూర్తిగా ఫీలయ్యానని ఆయన పేర్కొన్నారు. కశ్మీరు ప్రజల నుంచి ప్రజాస్వామ్యాన్ని కేంద్ర సర్కారు లాక్కుందని రాహుల్ మండిపడ్డారు. రాష్ట్ర హోదాను సాధించే దాకా పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ చేసిన ట్వీట్కు సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. "రాహుల్కు నా థ్యాంక్స్. సీఎంగా నా ప్రమాణ స్వీకారోత్సవంలో రాహుల్, ప్రియాంక పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది. రాష్ట్ర హోదాను సాధించేందుకు కశ్మీరీలు సాగించే పోరాటానికి మీ నిరంతర మద్దతు అవసరం" అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. "న్యాయాన్ని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించినందుకు కశ్మీరీలకు నా అభినందనలు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఒమర్కు శుభాకాంక్షలు" అంటూ ప్రియాంకాగాంధీ ట్వీట్ చేశారు.

**ఒమర్ కు మోడీ శుభాకాంక్షలు**: ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేసిన తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కశ్మీరీ ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఒమర్ అబ్దుల్లా, ఆయన టీమ్తో క్లోజ్గా పని చేస్తుందని, సహకారం అందిస్తుందని ట్వీట్ చేశారు. ఇదే తరుణంలో కశ్మీర్ పురోగతికి అండగా నిలుస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవడం ఒమర్ అబ్దుల్లాకు ఇది రెండోసారి. 2009 నుంచి 2014 వరకు ఆయన జమ్ము కశ్మీర్ సీఎంగా చేశారు. మూడో తరం నాయకుడు ఒమర్.

# రైతులకు కేంద్రం శుభవార్త

● రబీలో ఆరు పంటల కనీస మద్దతు ధర పెంపు
● యూరియేతర ఎరువుల సబ్సిడీకి కేంద్రం ఆమోదం
● గోధుమ సహా 6 పంటలకు పెరిగిన మద్దతు ధర
● కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా 3శాతం డీఏ పెంపునకు ఆమోదం తెలిపింది. అలాగే, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా 'పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్కు రూ.35వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్కు సంబంధించి నాన్-యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది. 2025-26 మార్కెటింగ్ సీజన్కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్పీని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కి పెరిగినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3శాతం పెంపునకు నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జులై 1 నుంచి దీన్ని అమలు చేయనున్నారు. డీఏ పెంపుతో దాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి కలగనుంది. క్వింటాల్కు ఆవాలుకు అత్యధికంగా రూ.300పెంచగా.. క్వింటాల్ పెసరకు రూ.275, శెనగలకు క్వింటాల్పై రూ.210, ప్రొద్దుతిరుగుడుకు రూ.140, బార్లీకి రూ.130 చొప్పున పెంచారు. యూపీలోని వారణాసిలో గంగా నదిపై కొత్త రైల్వే కమ్ రోడ్డు వంతెన నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.2,642 కోట్లు వ్యయం చేయనుంది.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ హెలికాప్టర్
# అత్యవసర ల్యాండింగ్




పిథౌరాగఢ్: కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్కుమార్కు త్రుటిలో ప్రమాదం తప్పింది. సీఈసీ, ఉత్తరాఖండ్ అదనపు సీఈవో విజయ్కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ను ప్రతికూల వాతావరణం కారణంగా అత్యవసర ల్యాడింగ్ చేశారు. వారు ఉత్తరాఖండ్లోని మున్సియారీకి వెళ్తుండగా పిథోరాగఢ్ జిల్లాలో ఘటన చోటుచేసుకున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హెలికాప్టర్లో ఉన్నవారంతా సురక్షితంగా ఉన్నారని ఉత్తరాఖండ్ ప్రభుత్వం వెల్లడించింది. హెలికాప్టర్ పర్వత ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో ముందు జాగ్రత్త చర్యగా పైలట్ అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత అధికారుల ప్రయాణం తిరిగి కొనసాగుతుందన్నారు. 2023 ఆగస్టులో కేంద్ర ఎన్నికల కమిషనర్గా రాజీవ్కుమార్ నియమితులయ్యారు. 1984 బ్యాచ్ ఝూర?ండ్ క్యాడర్కు చెందిన రాజీవ్ కుమార్.. గతంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగానూ పనిచేశారు.

# రేవంత్ రెడ్డి పిచ్చోడిలా మాట్లాడుతున్నాడు

● స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య తీవ్ర వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేవంత్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా హైదరాబాద్‌కు మూడు వైపులా సముద్రం ఉందనడం విడ్డూరమని వ్యాఖ్య తెలంగాణలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పిచ్చిపట్టిన వ్యక్తిలా మాట్లాడుతున్నారని, ఆయన మాట్లాడేది ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ సీఎం అజ్ఞానిలా మాట్లాడుతున్నారన్నారు. దిల్‌సుఖ్ నగర్‌లో విమానాలు కొనడానికి దొరుకుతున్నాయని ఒకసారి అంటారని, హైదరాబాద్‌కు మూడు వైపులా సముద్రం ఉంటుందని మరోసారి అంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. ఆయన తెలివి ఉండి మాట్లాడుతున్నారా? తెలివి లేక మాట్లాడుతున్నారా? అని విమర్శించారు. పాలనపై పట్టులేక పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని వ్యాఖ్యానించారు

# మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం

● రాష్ట్ర మంత్రి సీతక్క

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ గమన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సంయుక్త ఆధ్వర్యంలో మహిళ సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళా సంఘాల సభ్యులు మరింత ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళ శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలు చేపట్టేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, తద్వారా అదనపు ఆదాయాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య ద్వారా 270 మహిళా సంఘాలకు 16 కోట్ల రూపాయల బ్యాంకు రుణం చెక్ ను, 2 కోట్ల రూపాయల స్త్రీ నిధి రుణం చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ప్రభుత్వం మహిళ సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా మహిళ శక్తి, మహాలక్ష్మి, గృహ జ్యోతి తదితర అనేక పథకాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని, జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు గ్యారెంటీ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందించే విధంగా అధికారుల సమన్వయంతో పని చేస్తామని తెలిపారు.

**పి.వి.టి.జి. గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు...** పి.వి.టి.జి. గ్రామాలలో ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద మొబైల్ వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వైద్య సేవలు అందించే మొబైల్ వాహనాలను బుధవారం ప్రారంభించడం జరిగిందని, పి.వి.టి.జి. గ్రామాలలో ప్రతి ఆవాసానికి మొబైల్ వాహనాల ద్వారా వెళ్లి ప్రజలకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. పి.వి.టి.జి.ల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఒక్కరికి



మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సెర్ప్ సిబ్బంది, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ తో ప్రైవేటు కళాశాల యజమాన్యాల భేటి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన ఫీజురీయంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు. వారి సమస్యలు విన్న కేటీఆర్ స్పందిస్తూ రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లించడం లేదని, కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అద్దె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? అని నిలదీశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ అభివృద్ధి గుండు సున్నా

● ఎమ్మెల్యే హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి మండిపడ్డారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు ఇష్టాగోష్టిగా విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన పథకాలను బంద్ చేయడమే కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని వ్యంగ్యంగా అన్నారు. గతంలో దసరా, బతుకమ్మ పండగల వేళ.. ఒక చీర కాదు.. రెండు చీరలు ఇస్తామన్నాని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పండగ వేళ అక్కచెల్లెమ్మలను నిరుత్సాహపరిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించి అవి ఇవ్వకుండా గుండు సున్నా చుట్టాడని విమర్శించారు. కేసీఆర్ కిట్ కంటే మంచి కిట్ ఇస్తామని చెప్పి.. పేద గర్భిణీలను సైతం మోసం చేశాడని చెప్పారు. ముదిరాజ్, గంగాపుత్రులంటే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నచూపు అని ఆయన ఆరోపించారు. ఆగస్ట్‌లో పోయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చిన పోయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రూ. 100 కోట్లు ఖర్చు చేస్తే.. ఈ రేవంత్ సర్కార్ చేప పిల్లల కోసం బడ్జెట్‌లో పెట్టింది.. కేవలం రూ .16 కోట్లు మాత్రమేనని మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. వర్షా కాలంలో చెరువులు నిండుకుండలా ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ చేప పిల్లల సగమే పోయాలంటున్నారని రేవంత్ రెడ్డి సర్కార్ వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పు అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరి 10 మాసాలు దాటింది. అయితే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో ఈ సర్కార్ తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాగే తెలంగాణలో చెరువులు, నాలలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రా కారణంగా మధ్యతరగతి, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నేతల నిప్పులు చెరుగుతున్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుపై సైతం ఈ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు.. అధికార కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు.

## డిఫాల్టర్లకు ఈ సీజన్ లో ధాన్యం కేటాయించం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ బ్యూరోబీ డిఫాల్టర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఈ సీజన్లో ధాన్యం కేటాయించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటైన సబ్ కమిటీ రెండవ సమావేశంలో వారు స్పష్టం చేశారు. డిఫాల్టర్లు బియ్యాన్ని మొత్తం త్వరితగతన ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. డి ఫాల్టర్ల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని నిర్ణయించినట్టు తెలిపారు. సన్న బియ్యం 100 కేజీలు బిల్లింగ్ చేస్తే 58 కిలోల బియ్యం వస్తుందని, 100 కేజీల దొడ్డు ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం వస్తుందని , ట్రాన్స్పోర్ట్, కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని మిల్లర్లు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబులు ఆన్లైన్ లో సమావేశములో పాల్గొన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, రఘునందన్ రావు, కమిషనర్ డి ఎస్ చౌహన్, జిఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకు వెళ్లాల్సిందే

● కిం కర్తవ్యం.. నేడు ఏపీకి ఆమ్రపాలి ● అక్కడ రిపోర్ట్ చేసే అవకాశం ● ఇన్‌చార్జ్ కమిషనర్‌గా సర్ఫరాజ్? ● ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు అంగీకరిస్తే తిరిగి వచ్చే అవకాశం ● లేని పక్షంలో బల్దియాకు కొత్త బాస్ ● ఏపీ కేడర్‌గా ఉన్నా.. గతంలో తెలంగాణలోనే సోమేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ (డీఓపీటీ) ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (సీఏటీ) నిరాకరించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఏపీకి వెళ్లాల్సిన అనివార్యత ఏర్పడింది. న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని ఐఏఎస్ అధికారులు భావిస్తున్నా, డీఓపీటీ విధించిన గడువు నేటితో ముగియనున్న దృష్ట్యా.. ఏపిలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని సీనియర్ ఐఏఎస్ అధికారొకరు తెలిపారు. కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లండి.. తుది విచారణ తరువాత చేపడతామని క్యాట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆమ్రపాలి స్థానంలో ప్రస్తుతానికి ఇన్‌చార్జ్ కమిషనర్‌గా హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించే అవకాశమున్నట్టు సమాచారం. ఆమ్రపాలి ఏపీలో రిపోర్ట్ చేయడానికి ముందే తెలంగాణ నుంచి రిలీవ్ కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో బల్దియా బాస్‌ను నియమించక తప్పని పరిస్థితి. రాష్ట్ర విభజన సమయంలో ఆమ్రపాలిని ఏపీ కేడర్ అధికారిగా గుర్తించారు. వ్యక్తిగత వివరాల్లో విశాఖపట్టణం శాశ్వత చిరునామాగా పేర్కొన్న నేపథ్యంలో ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్‌గా గుర్తించారు. అయినా ఆమె తెలంగాణలో పని చేస్తున్నారు. చిన్న వయసులోనే కీలకమైన జీహెచ్ఎంసీ కమిషనర్‌గానూ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. జూన్ 26వ తేదీన ఆమె బల్దియా కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆగస్టు 20న ఆమెను రెగ్యులర్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. దాదాపు 110 రోజులు తనదైన శైలిలో ఆమె పని చేశారు. ఇంతలోనే డీఓపీటీ ఉత్తర్వులు వెలువడ్డాయి.

**ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు అంగీకరిస్తే..** డీఓపీటీ ఉత్తర్వులతో ఏపీలో ఆమ్రపాలి రిపోర్ట్ చేసినా.. తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం లేకపోలేదని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు పరస్పర అంగీకారంతో అధికారులను యథాతథంగా కొనసాగించవచ్చని ప్రచారం జరుగుతోంది. ఆమ్రపాలి ఏపీలో రిపోర్ట్ చేసిన అనంతరం.. అక్కడి సర్కారు అంగీకరిస్తే తిరిగి తెలంగాణలో విధులు నిర్వర్తించే అవకాశముంది. ఈ విషయంలో రెండు ప్రభుత్వాలు సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఏడుగురు ఐఏఎస్?ల కేడర్‌పై ప్రస్తుతం వివాదం కొనసాగుతోంది. ఏపీ కేడర్‌కు చెందిన నలుగురు ఐఏఎస‌లు తెలంగాణలో, తెలంగాణ కేడర్‌కు చెందిన ముగ్గురు ఏపీలో పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. కేటాయించిన రాష్ట్రంలోనే ఐఏఎస‌లు పని చేయాలని ప్రభుత్వాలు భావించిన నేపథ్యం లో ఆమ్రపాలి ఏపీలోనే కొనసాగాల్సి ఉంటుంది. అదే జరిగితే.. బల్దియాకు సీనియర్ ఐఏఎస్?ను నియమిస్తారా..? జూనియర్‌కు బాధ్యతలు అప్పగిస్తారా..? అన్నది తేలాల్సి ఉంది. డీఓపీటీ ఉత్తర్వులతో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి ఉంటారా లేదా..? అన్న చర్చ నాలుగు రోజులుగా అధికార వర్గాల్లో జోరుగా సాగింది. క్యాట్ ఆదేశాలు వెలువడినా.. ఏపీ నుంచి ఆమె తిరిగి వస్తారా..? లేదా..? అన్న చర్చా మొదలైంది. ఏపీ కేడర్‌గా గుర్తించిన సోమేష్ కుమార్ తొమ్మిదేళ్లు తెలంగాణలో పని చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న సమయంలోనే కేడర్ వివాదం రాగా, క్యాట్‌ను ఆశ్రయించిన ఆయన ఏకంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అనివార్య పరిస్థితుల్లో సోమేష్ ఏపీలో రిపోర్ట్ చేశారు. అనంతరం స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు.

## ఎంబీసీలకు బీసీ కుల గణనలో న్యాయం చేయాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బిసి కులగనన చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా జాతీయ ఎంబీసీ డీ ఎన్ టి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు నర్సింహ్మాసాగర్ నేతృత్వంలో కే. కేశవరావు ను కలిశారు. ఈ సందర్భంగా బీసీ కులగనలతో పాటు ఎంబీసీలను కూడా గుర్తించాలని ఎంబీసీ సంచారజాతుల స్థితిగతులను ఈ కులగలను పొందుపరచాలని అగ్రవర్ణ బీసీలకు మాత్రమే బీసీల హక్కులు పొందుతున్నారు కానీ ఏమాత్రం పేర్లు కూడా గుర్తింపు లేని ఎంబీసీ మరియు సంచార కులాలు ఈనాటికి సమాజ గుర్తింపుకు నోచుకోలేని పరిస్థితి ఉంది అట్టి కులాలను గుర్తించి మూడు వర్గాలుగా చేయాలని ఆ మూడు వర్గాలు బిసి మరియు ఎంబిసి సంచార జాతులుగా ప్రభుత్వం గుర్తించి 3 వర్గీకరణ చేసే విధంగా చొరవ చూపాలని ప్రభుత్వ సలాధారైన కేశవరావు ను కోరారు. దానికి వారు స్పందిస్తూ నేను మీరు ఇచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని వారు తెలియపరిచారు అందుకు ఎంబీసీ నాయకులు కే కేశవరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, గోపాల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

# క్రమ శిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు

● ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు ● పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
● హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పార్టీ శ్రేణులకు హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : క్రమశిక్షణ ఉల్లంగిస్తే చర్యలు తప్పవు, ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు, పార్టీ లైన్ లో పని చేయాల్సిందే నని తెలంగాణ పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులను హెచ్చరించారు. బుధవారం హైదరబాద్ గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్,మాజీ ఎంపీ వి. హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, సమీరుల్లా,పోటీ చేసిన అభ్యర్థులు,కార్పొరేషన్ చైర్మన్ లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలు, ప్రభుత్వం గత కొన్ని నెలలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం, పార్టీ పటిష్టత తదితర అంశాలు పై చర్చించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించాలి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 10 నెలల కాలంలో అనేక అద్భుతమైన పనులు చేసిందని పేర్కొన్నారు. అటు రాష్ట్రాభివృ ద్ధి ,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 7లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు.ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి మరింత విస్తారంగా తీసుకువెళ్ళాలని, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించాలి అని స్పష్టం చేశారు. మనం గట్టిగా పని చేస్తేనే ప్రజల్లోకి వెళ్తాము..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చరిత్ర సృష్టించింది..ప్రభుత్వం చేస్తున్న పనులను నాయకులు లోతుగా అధ్యయనం చేయాలి.. అర్థం చేసుకోవాలి. ప్రజల్లో మంచి స్పందన ఉందని అన్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి పోయాయి..రెండు పార్టీలు కాంగ్రెస్ ను దెబ్బతీయలని చూస్తున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా లో కాంగ్రెస్ ను దెబ్బతీయలని చూస్తున్నాయి, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున గ్రేటర్ లో విజయం సాధిస్తేనే మనకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల హైదరాబాద్ జిల్లా నాయకులు పకడ్బందీగా పని చేసి ఫలితాలు సాధించాలి అన్నారు.

**ఈ క్రమం లో ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి..** దీపాదాస్ మున్షి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ జాతీయ దృక్పథంతో పని చేసే పార్టీ.. హైదరాబాద్ లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారు. రాహుల్ గాంధీ విద్వేషాల వీధి లో ప్రేమ దుకాణం తెరవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న విభేదాలన్ని మరిచిపోయి,పార్టీ పటిష్టత లక్ష్యంగా పని చేయాలని,రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించే దిశగా మనం పనులు చేయాలని పిలుపునిచ్చారు.

## పీసీసీ అధ్యక్షుడికి సత్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు. దసరా పండుగను పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు.

# ట్రాఫిక్ నియంత్రణకు టాస్క్‌ఫోర్స్

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ట్రాఫిక్ నియంత్రించడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు తొలగిస్తామని, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని సీఎస్ఐ చర్చి వద్ద ట్రిపుల్ ఎస్ ఆధ్వర్యంలో గ్లాన్ ఫార్మా కంపెనీ సహకారంతో కొనుగోలు చేసిన ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైకులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ%ూ% జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ తో పాటు ఫ్లడ్ నివారణకు తోడ్పడేలా బైకునుల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రిపుల్ ఎస్ అనేది 2021లో సొసైటీ ఏర్పడ్డదని, అన్ని కంపెనీలు కలిసి ఏర్పాటు చేసుకున్న ట్రిపుల్ ఎస్ కాన్సెప్ట్ అనేది చాలా బాగుందని, ఓ రకంగా ఇది సీఎస్ఆర్ లాంటిదన్నారు. ఓ పార్టనర్ షిప్ లో కాంట్రిబ్యూషన్ చాలా బాగుందని కితాబిచ్చారు.ట్రాఫిక్ క్లియరెన్స్, లా అండ్ ఆర్డర్, ఫ్లడ్ లను నివారించేందుకు ఉపయోగపడుతుందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ కోసం కొనుగోలు చేసిన ఒక్కో బైక్ విలువ సుమారు రూ. 2లక్షలు, 10 బైకులు కొనుగోలు చేశారన్నారు. గతంలో సినిమాలో చేసేవాళ్లం బైక్ పై వెలుతుంటే ఎంతటి వారైనా వారికి సైడ్ ఇవ్వడం చేసేవాళ్లమని, ఈ నాడు మన ప్రాంతం, మన జిల్లాలో చక్కటి సందేశాన్ని ఇస్తున్న వారికి అభినందనలు అన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడడం దీని ఉద్దేశమని సంగారెడ్డికి ఆరు బైకులు, అమీన్ పూర్, పటాన్ చెరు లకు చెరో బైకు, జహీరాబాద్ కు రెండు బైకులు అందించారని, బైక్ లు సేవలు ప్రజలకు ఉపయోగపడాలన్నారు. గ్లాన్ ఫార్మా కంపెనీ జిల్లా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ%ూ% ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ కంపెనీలలో పనిచేస్తున్న మహిళల రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళలో డ్యూటీ నుంచి వచ్చే మహిళలకు ఇబ్బందులు లేకుండా




చూడడం, అదే విధంగా రాత్రి టైంలో కంపెనీలలో దొంగతనాలు నివారించడం జరిగేందుకు ఉపయోగపడుందని తెలిపారు. గ్లాన్ ఫార్మా కంపెనీ 10 బెకులను అందించినందున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు చెర్యాల ఆంజనేయులు, కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో దేవిశ్రీ ప్రసాద్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మ్యూజికల్ నైట్ కోసం దేవి శ్రీ ప్రసాద్ ఆహ్వానం అందజేశారు. ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ తో కలిసి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన దేవి శ్రీప్రసాద్. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిసిన సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్. ఈ నెల 19న జరిగే మ్యూజికల్ కార్యక్రమానికి సీఎం, డిప్యూటీ సీఎంలను ఆహ్వానించిన దేవిశ్రీప్రసాద్. ఆయనతో పాటు ప్రముఖ టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేష్ కూడా ఉన్నారు.



# శత వార్షికంలోకి
# ఆర్ఎస్ఎస్

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ని 1925లో స్థాపించారు. సరిగ్గా 2025 నాటికి వందేళ్ళు పూర్తి అవుతాయి. ఒక శతాబ్దం పాటు ఒక సంస్థ నడపడం అంటే మామూలు విషయం కాదు, పైగా ఈ రోజుకీ ఆరెస్సెస్ ఒక డిబేటింగ్ పాయింట్ గా మెయిన్ స్ట్రీమ్ పాలిటిక్స్ లో ఉంది. ఆరెస్సెస్ కి ఉన్న రాజకీయ అంగమే బీజేపీ అని చెబుతారు. ఆరెస్సెస్ లక్ష్యం హిందూ రాష్ట్రం అని కూడా అంటారు. అయితే అన్ని ప్రాంతాలు అన్ని వర్గాలు అందరూ ఒక్కటిగా ఉండాలన్నదే తమ విధానం అని ఆరెస్సెస్ ఇటీవల కాలంలో అనేక సార్లు స్పష్టం చేసింది. అదే విధంగా హిందూత్వ భావన అంటే అది ఒక జీవన విధానం తప్ప మతం కాదని కూడా ఆరెస్సెస్ ప్రముఖులు వాదిస్తూ వచ్చారు మరో వైపు చూస్తే దేశానికి స్వాతంత్రం లభించడానికి 22 ఏళ్ల ముందు ఏర్పాటు అయిన ఆరెస్సెస్ దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్ళ నుంచి దేశంలో అత్యదిక వర్గంగా ఉన్న హిందువుల కోసం పనిచేస్తూ వస్తోందని అంటారు. అయితే ఈ ప్రపంచంలో హిందువులకు నివాస యోగ్యమైనది వారు ఉండగలిగేది ఏకైక దేశం భారత్ తప్ప మరోటి కాదు అన్నది ఆరెస్సెస్ భావనగా కూడా చెబుతారు.**



1925లో నాగపూర్లో సంఘ్ స్థాపన జరిగింది. సంఘ్ కార్యం ఏ ఒక్కరి కృపతోనూ జరగలేదు. కార్యకర్తల కృషి, త్యాగం, బలిదానం మూలంగా, నానాటికి పెరుగుతున్న సమాజపు మద్దతు, శ్రీ పరమేశ్వరుని ఆశీర్వాదంవల్ల సంఘ్ విస్తృతి పెరుగుతున్నది. అనేక వ్యతిరేకతలు, అవరోధాలు, సమస్యలను అధిగమించి విస్తరిస్తున్నది. సంఘ్ తన శతాబ్ది వేడుకలను ఎలా జరుపుకుంటుందనే ఆసక్తి సైతం ప్రజల్లో నెలకొంది.సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దృష్టి చాలా స్పష్టమైనది. సంఘ్ సమాజంలో ఒక సంస్థ మాత్రమే కాదు. యావత్ సమాజాన్ని సంఘటితం చేసేది. భావనాత్మకంగా సంఘ్ మధ్య, హిందూ సమాజం మధ్య సమన్వయం ఉంటే, మనోవైజ్ఞానిక దృష్టి కోణంలో రెండూ ఒకటేనని సంఘ్ జ్యేష్ఠ కార్యకర్త శ్రీ దత్తేపంత్ ఠేంగ్డీ అన్నారు. ఈ కారణంగానే సంఘ్ శతాబ్ది వేడుకలు నిర్వహించాలనే ఆలోచనకు తావులేదు. సంఘ్ ఒక సంపూర్ణ సమాజం. సంఘ్ సాధనను సమాజమంతటా విస్తరింపజేయడమే లక్ష్యంగా ఉండాలి, సంఘ్ రజతోత్సవం సైతం జరుపుకోరాదని డాక్టర్ హెడ్గేవార్ చెబుతుండేవారు. సంఘ్ కార్య విస్తరణ యాత్రలో నాలుగు దశలు ఉన్నాయి. సంఘ్ స్థాపన నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు మొదటి దశ. ఈ దశలో ఏకచిత్తంతో, ఏకాగ్రతతో కేవలం సంఘటనపైన మాత్రమే దృష్టి ఉంది. హిందూ సమాజం సంఘటితమవుతుంది, అడుగులో అడుగువేసి ఒకే దిశలో ఏకతాటిగా నడవగలదు, ఒకే మనస్సుతో ఒకే స్వరంతో భారత్ గురించి, హిందుత్వ గురించి మాట్లాడగలం అనే ఒక విశ్వాసాన్ని పాదుగొల్పడం అప్పుడు ముఖ్యం. అందుకనే ఆ లక్ష్యం కోసమే యావత్ కార్యమూ సాగింది.వెయ్యి సంవత్సరాల నిరంతర సంఘర్షణ తర్వాత 'స్వ' ప్రేరణగా కొనసాగిన స్వరాజ్య ఉద్యమం ఆధారంగా విద్య, విద్యార్థి, రాజకీయ, కార్మిక, ఆదివాసీ, వ్యవసాయ... తదితర రంగాల్లో భారతదేశపు శాశ్వతమైన జాతీయ దృక్పథానికి ప్రేరణ చెంది వివిధ సంస్థలు ఆవిర్భవించాయి. అదే సమయంలో సంఘటన కార్యం రెండవ దశగా కొనసాగింది. నేడు సంఘ్ కార్యకలాపాలు శాఖ రూపంలో 90శాతం బ్లాకులకు చేరుకున్నాయి. 35కు పైగా సంస్థలు సమాజ జీవనానికి చెందిన వివిధ క్షేత్రాల్లో చురుకుగాను, సమర్థమంతంగానూ పనిచేస్తున్నాయి.

### నేటి వరకు ఆర్ఎస్ఎస్ అధినేతలు

| | |
|---|---|
| కె. బి. హెడ్గేవార్ | 27 సెప్టెంబర్ 1925-1930 |
| లక్ష్మణ్ వాసుదేవ్ పరాంజపే | 1930-1931 |
| కె. బి. హెడ్గేవార్ | 1931-21 జూన్ 1940 |
| ఎం.ఎస్. గోల్వాల్కర్ | 21 జూన్ 1940-5 జూన్ 1973 |
| మధుకర్ దత్తాత్రయ దేవరస్ | 5 జూన్ 1973-మార్చి 1994 |
| రాజేంద్ర సింగ్ | మార్చి 1994-10 మార్చి 2000 |
| కెఎస్. సుదర్శన్ | 10 మార్చి 2000-21 మార్చి 2009 |
| మోహన్ భగవత్ | 21 మార్చి 2009-ప్రస్తుతం |

### హిందీనే కాదు అన్ని భాషలూ..

స్వాతంత్ర్య ఉద్యమం సహా అనేక సందర్భాల్లో సముచిత పాత్ర ఉన్న హిందీని జాతీయ భాషగా ఏకాభిప్రాయం లేని పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో మాట్లాడే ప్రతి భాష జాతీయ భాషనే అని పేర్కొంది. సంస్థ ఏర్పాటై 100వ ఏడాదిలోకి అడుగుపెట్టిన వేళ.. విజయ దశమి సందర్భంగా మహారాష్ట్ర నాగపూర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఫడణవీస్, ఇస్రో మాజీ అధిపతి డాక్టర్ రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో వర్గాల మధ్య ఐక్యత, సామరస్యం కోసం కుల మతాలకు అతీతంగా వ్యక్తుల మధ్య స్నేహం ఉండాలని భగవత్ కార్యకర్తలకు సూచించారు. బంగ్లాదేశ్ లో హిందూ మైనార్టీలపై దాడులను ఖండించారు. ఉంటున్న ప్రాంతంతో సంబంధం లేకుండా ఐక్యంగా ఉంటే.. ఘర్షణలకు తావుండదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.


### నిషేదం ఎత్తివేత

గోవధకు వ్యతరేకంగా 1966 నవంబర్ 7న పార్లమెంటు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన జరిగిందని, ఆరెస్సెస్, జనసంఘ్ అప్పట్లో లక్షల మందిని సమీకరించడంతో వణికిపోయిన అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రభుత్వ సిబ్బంది ఆరెస్సెస్ లో చేరడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఆరెస్సెస్ నాయకులు బీజేపీనాయకుల వ్యవహార శైలిపై సూటిగానే పరోక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. బీజేపీ పనితీరుతో మాతృసంస్థ సంతృప్తిగా లేదనే అభిప్రాయాల ఉన్న నేపథ్యంలో సంఘ్ నేతలను ప్రసన్నం చేసుకునేందుకే ఈ ఉత్తర్వులు ఎత్తివేశారన్న వాదనలు వినిపిస్తున్నా యి. నిషేధం ఎత్తివేతపై దేశవ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఆరెస్సెస్ స్థాపించి 2025 నాటికి వందేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో మోదీ ప్రభుత్వం ఇప్పుడే సంబురాలు ప్రారంభించిందని అంటున్నారు

**సత్యగోపాల్, హైదరాబాద్**

## డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ జీవితం

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని" స్థాపించిన పరమపూజనీయ డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ గారు 1 ఏప్రిల్ 1889 న ,విక్రమశకం ప్రకారం ఉగాది పర్వదినాన ఓ పుణ్యదంపతులైన తండ్రి బలీరామ్ మరియు తల్లి రేవతిల కడుపునా జన్మించాడు, 1925న కేవలం ఆరుగురు స్నేహితులతో RSS%సంఘశాఖని స్థాపించి ప్రారంభించారు .స్వామి వివేకానంద మరియు అరబిందో వంటి హిందూ సామాజిక ఆధ్యాత్మిక సంస్కర్తల ప్రభావానికిలోనై ఈయన ఆర్.యస్. యస్. మౌలిక భావజాలాన్ని నిర్మించారు. హెడ్గేవార్ వైద్యవిద్యను అభ్యసించుటకు కోల్ కతా వెళ్ళినపుడు బెంగాల్లోని నాటి రహస్య విప్లవ సంస్థలైనటువంటి అనుశీలన సమితి మరియు జుగాంతర్ మొదలైనవాటి ప్రభావానికి లోనయ్యారు. ఈయన 1929 వరకు హిందూ మహాసభలో సభ్యునిగా ఉన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మొదటిసారిగా 1925లో నాగపూర్ లోని ఒక చిన్న మైదానంలో విజయదశమి పర్వదినాన ఐదారుగురు సభ్యుల బృందంతో సమావేశమైనది. ఆర్.యస్.యస్. ప్రాథమికస్థాయి నిర్మాణాన్ని శాఖ అంటారు. దీనిద్వారా ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో ఒక బహిర్ మైదానంలో ప్రతిరోజూ ఒక గంట సమయం ఆ శాఖ లోని స్వయం సేవకులంతా సమావేశమై డ్రిల్లు, వ్యాయామం నిర్వహించి నినాదాలు ఉచ్చరిస్తారు. ఆర్.యస్.యస్. స్థాపన సమయంలో హెడ్గేవార్ను అనుసరించి ఉన్నవారిలో భయ్యాజి దాణె, భావురావ్ దేవరస్, బాలసాహెబ్ దేవరస్, వ్యంకప్ప పాట్కి, అప్పాజి జోషి ముఖ్యులు. హెడ్గేవార్ బ్రిటిష్ ప్రభుత్వం చేతి లో 1921లో ఒక సంవత్సరం మరలా 1930 లో అటవీ సత్యాగ్రహంలో పాల్గొన్నారు . అందువలన వారికి రెండుసార్లు జైలుశిక్ష కూడా పడింది . విదర్భలో అకోలా జైలులో ఆయనను నిర్బంధించారు. జైలులో దేశభక్తులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. 1940 జూన్ 9వ తేదీన నాగపూర్ సంఘ శిక్షావర్గ ముగింపు కార్యక్రమమైన దీక్షానంత సమారోప్లో డాక్టర్ జీ మాట్లాడుతూ ఈరోజు నాకళ్ళముందు హిందూరాష్ట్ర సూక్ష్మ స్వరూపాయాన్ని చూడగలుగుతున్నానని అన్నారు డాక్టర్జీ జీవించి ఉన్నప్పుడే RSS దేశమంతటా విస్తరించింది ... 1940 జూన్ 21 న డాక్టర్ జీ పరమపదం పొందారు ,అప్పటికీ ఆయన వయస్సు కేవలం 51 సంవత్సరాలు మాత్రమే !



## ఆర్ఎస్ఎస్ గురించి తొమ్మిది నిజాలు..!

ఆర్ఎస్ఎస్ అంటే చాలు బారతదేశంలో ఓ సంచలనం. రాజకీయ పార్టీలు ఎప్పుడూ మాట్లాడుకునే మాటల్లో ఆర్ఎస్ఎస్ ఖచ్చితంగా ఉంటుంది. 1925 సెప్టెంబర్ 25న డాక్టర కేశవ్ బలిరామ్ హెగ్డేవర్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానంగా పెరిగింది. ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్గనైజేషన్ గా పేరుపొందింది. భారతమాత కోసం పని చెయ్యాలనుకొనే, దేశం అంటే అభిమానం ఉన్న వాళ్లు ఎవరైనా ఈ సంస్థలో చేరవచ్చు. అందరం కలిసి దేశం కోసం మనం అన్న కోణంలో పుట్టుకొచ్చిందే ఆర్ఎస్ఎస్. దేశాభిమానం ఉన్న వాళ్లు ఎవరైనా కూడా ఇందులో చేరవచ్చు కానీ ప్రపంచానికి ఎంతో పరిచయమున్న ఆర్ఎస్ఎస్ గురించి మీకు తెలియని తొమ్మిది నిజాలు...

1. ఆర్ఎస్ఎస్ కు ఎలాంటి శాఖలు లేవు. ఈ సంస్థను నడుపుతున్న కూడా అందులోని సభ్యులే. భాగ్వ ధ్వజ(కాషాయం జెండా) ఆర్ఎస్ఎస్ లో అధినాయకత్వం. ఆర్ఎస్ఎస్ లో ఉండే వాళ్లు కూడా ఈ జెండానే గౌరవిస్తారు. ప్రపంచంలోనే అతి పెద్ద సంఖ్యలో సేవకులు(వాలంటీర్లు) ఉన్న సంస్థ ఆర్ఎస్ఎస్. దాదాపు 60లక్షల మంది వాలంటీర్లతో ఎంతో మంది అభిమానులతో ఆర్ఎస్ఎస్ ఘనసీయమైన సేవలను అందిస్తోంది...

2.ఆర్ఎస్ఎస్ సభ్యత్వం తీసుకున్నా కానీ ఎవరికీ గుర్తింపు కార్డు(ఐడెంటిటి కార్డ్) కానీ బిజినెస్ కార్డ్ కానీ ఇవ్వరు. కేవలం భారతమాతకు సేవ చెయ్యాలని అనుకున్న వారు ఎవరైనా ఈ సంస్థలో చేరవచ్చు.ఆర్ఎస్ఎస్ లో ఎవరైనా చేరవచ్చు ఎవరు ఎప్పుడైనా వెళ్లిపోవచ్చు. ఖచ్చితమైన నిబంధనలేవీ ఉండవు...

3. ఆర్ఎస్ఎస్ రాజకీయేతర సంస్థ. కానీ మోదీ, వాజ్ పేయి, అద్వానీ లాంటి బిజెపి నాయకులు మాత్రం ఆర్ఎస్ఎస్ నుండి వచ్చిన వాళ్లు. అయితే చాలా మంది బిజెపి పార్టీలో ఆర్ఎస్ఎస్ భాగం అని అనుకుంటారు. ఒక్క బిజెపి పార్టీలోనే కాదు కాంగ్రెస్, ఆప్ పార్టీలలో కూడా ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుండి వచ్చిన వాళ్లు చాలా మందే ఉన్నారు. ఆర్ఎస్ఎస్ ధ్యేయం ఒక్కటే యువత వ్యక్తిత్వాన్ని మలిచడం ద్వారా దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం...

4.ఇండో చైనా యుద్ధం జరిగే సమయంలో దేశ భద్రతకు అందరు సరిహద్దుల వద్ద యుద్ధంలో ఉంటే అప్పుడు దేశ రక్షణకు ఆర్ఎస్ఎస్ సంస్థ ముందుకు వచ్చింది. వేల మంది ఆర్ఎస్ఎస్ సేవకులు యుద్ధంలో పాల్గొన్నారు. ఎప్పుడు దేశంలో సంక్షోభం వచ్చిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుంటారు...

5. ఆర్ఎస్ఎస్ అనేది ముస్లింలకో లేదా క్రిస్టియన్ లకో వ్యతిరేకం కాదు. దేశమంటే గౌరవం అభిమానం ఉండి సేవ చెయ్యడానికి సిద్దంగా ఉన్న వాళ్లు ఎవరైనా ఆర్ఎస్ఎస్ లో చేరవచ్చు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు, దేశ రక్షణకు ఆర్ఎస్ఎస్ కట్టుబడి ఉంటుంది...

6. ఆర్ఎస్ఎస్ లో కేవలం మగ వారికే కాదు మహిళలకు కూడా స్థానం ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని పురుషుల కోసం విబాగం ఉంటే, మహిళల కోసం రాష్ట్రీయ సేవికా సంఘ్ అని ప్రత్యేక విభాగం ఉంది. కానీ రెండింటి లక్ష్యం మాత్రం ఒక్కటే...

7.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎన్నడూ కూడా ఆర్ఎస్ఎస్ ను విభేదించలేదు. కానీ 1948లో మాత్రం రాజకీయ వత్తిడిల నేపథ్యంలో కొన్నాళ్లు ఆర్ఎస్ఎస్ పై నిషేదం విధించారు. కానీ తర్వాత ఆ నిషేదాన్ని ఎత్తివేశారు. అయితే నిషేదం ఎత్తివేసిన తర్వాత సంతోషించే మొదటి వ్యక్తిని నేనే అంటూ ఆర్ఎస్ఎస్ గురించి లేఖ రాశారు..

8. చాలా మంది మహాత్మా గాంధీని చంపించింది ఆర్ఎస్-ఎస్ అని నమ్ముతారు. కానీ నాధూరామ్ గాడ్సే ఆర్ఎస్ఎస్ లో వాలంటీర్ గా కొనసాగి, 1930లోనే ఆర్ఎస్ఎస్ నుండి బయటకు వెళ్లిపోయారు. మహాత్మా గాంధీ హత్య జరిగినప్పుడు నాధూరామ్ గాడ్సే ఆర్ఎస్ఎస్లో లేరు...

9.జాతీయ ఉదార భావాలున్న ఆర్ఎస్ఎస్ ను జవహర్ లాల్ నెహ్రూ ఎంతో అభిమానించే వారు. 1963 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్ఎస్ఎస్ పరేడ్(కవాతు) నిర్వహించారు.దాదాపు 3500 మంది ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు ఎర్రకోట సాక్షిగా రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్నారు...

సూర్య
హైదరాబాద్
గురువారం
17 అక్టోబర్ 2024





# కెప్టెన్ హర్మన్ ప్రీత్‌పై బిసిసిఐ వేటు?

మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ పేలవ ప్రదర్శన చేసింది. లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్లలో రెండు మాత్రమే గెలిచి.. ఇంటిదారి పట్టింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ హాఫ్ సెంచరీ చేసినా.. ఆమె నిదానంగా ఆడటం వల్లే ఓటమి ఎదురైందని సోషల్ మీడియాలో ట్రోల్స్ వచ్చాయి. భారత్ లీగ్ దశ నుంచే నిష్క్రమించడంతో.. ఇప్పుడు ఆమె కెప్టెన్సీకే ప్రమాదం పొంచి ఉందనే వార్తలు వస్తున్నాయి. ఈ రూమర్లపై బీసీసీఐ వర్గాలు స్పందించాయి.

'టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ ప్రదర్శన అస్సలు బాలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీపై మాజీల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త కెప్టెన్ను నియమించాలా? లేదా హర్మన్ను కొనసాగించాలా? అనేది ఇప్పుడే చెప్పలేం. జట్టుకు కొత్త నాయకత్వం అవసరమైతే.. అందుకు తగ్గట్టు నిర్ణయం తీసుకోనేందుకు బీసీసీఐ వెనకడుగు వేయదు. జట్టుకు కావాల్సింది అందించేందుకు బోర్డు సిద్ధంగా ఉంటుంది. హర్మన్ ఇప్పటికీ జట్టులో కీలక సభ్యురాలు. జట్టులో మార్పులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని బీసీసీఐ భావిస్తోంది. కోచ్, సెలక్షన్ కమిటీతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాం' అని బీసీసీఐ వర్గాలు ఓ జాతీయ మీడియాకు తెలిపాయి.

త్వరలోనే ప్రధాన కోచ్ అమోల్ ముజుందార్, సెలక్షన్ కమిటీతో బీసీసీఐ మేనేజ్మెంట్ సమావేశం కానుందట. హర్మన్ను సారథిగా కొనసాగించాలా? వద్దా? అనేది అప్పుడే తేలనుంది. ఒకవేళ ఆమెను తప్పిస్తే.. కెప్టెన్సీ రేసులో ఇద్దరు ముందువరుసలో ఉన్నారు. వైస్ కెప్టెన్ స్మృతీ మంధానతో పాటు బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ రేసులో ఉన్నారు.

## న్యూజిలాండ్-భారత్ మ్యాచ్ మొదటి రోజు

# ఆట వర్షార్పణం

టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ కు%ొ% అందరూ ఊహించినట్లుగానే వరుణుడు విలన్ గా మారాడు. మంగళవారం రాత్రి నుంచి బెంగళూరు నగరంలో విపరీతంగా వర్షం పడుతుంది. ఇక బుధవారం ఉదయం 9 గంటలకు టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. 9 గంటలకు టాస్ ప్రక్రియ ముగిసిన అనంతరం 9:30 కు%ొ% ఇన్నింగ్స్ ప్రారంభం కావాలి.

కానీ బుధవారం ఉదయం నుంచి బెంగళూరు నగరంలో విపరీతంగా వర్షం పడుతోంది. అసలు గ్రౌండ్లో కాలు పెట్టని పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం వరకైనా వర్షం తగ్గుతుందని భావించారు. కానీ బెంగళూరులో వాతావరణం మొత్తం మెగావృతమైంది. దీంతో ఇవాళ ఆట ప్రారంభించే పరిస్థితి లేదని అంపైర్లు కూడా నిర్ణయం తీసుకున్నారు. దీంతో టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ మొదటిరోజు ఆటను రద్దు చేసేసారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా చేశారు అంపైర్లు.

ఈ ప్రకటనతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మొదటి రోజు ఆట పూర్తిగా రద్దయింది. అయితే రేపు కూడా బెంగళూరులో వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంది. రేపే కాదు మరో ఐదు రోజులపాటు బెంగళూరులో వర్షాలు ఉంటాయని నిన్న ఐఎండి అధికారులు ప్రకటించారు.అంటే ఈ లెక్కన ఈ టెస్ట్ మ్యాచ్ అయిపోయే వరకు%ొ% వర్షం బెంగళూరులో ఉంటుందన్నమాట. అదే జరిగితే టెస్ట్ పూర్తిగా రద్దు అవుతుంది. వర్షం తగ్గితే మ్యాచ్ మళ్లీ ప్రారంభించే ఛాన్స్ ఉంటుంది.

ఇది ఇలా ఉండగా రేపు వర్షం తగ్గితే ఉదయం 8 గంటల 45 నిమిషాలకు టాస్ వెయ్యనున్నారు. 9 గంటల 15 నిమిషాలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. వర్షం తగ్గకుంటే మళ్లీ ఇవాల్టి పరిస్థితి ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. అయితే టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్ చూసేందుకు వచ్చిన అభిమానులు మొదటిరోజు రద్దు కావడంతో నిరాశకు గురయ్యారు. తిరిగి ఇంటికి వెళ్లి పోతున్నారు. ఇది ఇలా ఉండగా టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మూడు టెస్టులు జరగనున్న సంగతి తెలిసిందే.

ఈ మూడు టెస్టుల్లో వరుసగా విజయం సాధించి.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ ఫైనాన్స్‌లో అదరగొట్టాలని టీమిండియా భావిస్తుంది. కానీ అలాంటి ఆశలకు వరుణుడు.. అడ్డంకి గా మారడం జరిగింది. అయితే రేపైనా మ్యాచ్ ప్రారంభం అయ్యేలా%ొ% భగవంతుణ్ణి ఫ్యాన్స్ ప్రార్థిస్తున్నారు. ఇదంతా పక్కకు పెడితే%ొ% మొన్నటి వరకు బంగ్లాదేశ్, వర్సెస్ టీమ్ ఇండియా మధ్య టెస్ట్ సిరీస్ అలాగే %%20 మ్యాచ్ లు జరిగిన సంగతి తెలిసిందే.

ఈ రెండు సిరీస్లలో టీమిండియా అదర గొట్టేసింది. పాకిస్తాన్ గడ్డ పైన విజయం సాధించిన బంగ్లాదేశ్ ను టీమిండియా దారుణంగా దెబ్బ కొట్టింది. ఒక్కటంటే ఒక్క మ్యాచ్ కూడా%ొ% భారత గడ్డపై గెలవకుండా చేసింది ఈ టీమిండియా. రోహిత్ శర్మ కెప్టెన్సీ లో టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో టి20 సిరీస్ గెలవడం జరిగింది.




## టీమిండియాలో ఆ ప్లేయర్ చాలా డేంజర్

### ఆసీస్‌ను హెచ్చరించిన మాజీ క్రికెటర్



భారత్ తరఫున టెస్టు క్రికెట్లో విరాట్ కోహ్లీ ఫామ్పై పెరుగుతున్న ఆందోళనలపై న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మైక్ హెస్సన్ స్పందించాడు. కోహ్లీ దృష్టి భారతదేశం కోసం ఆటలను గెలవడంపైనే ఉందని, వ్యక్తిగత మైలురాళ్లపై కాదని పేర్కొన్నాడు. నవంబర్ 22 నుండి ఐదు మ్యాచ్ల టెస్ట్ సిరీస్కు భారత్కు ఆతిథ్యం ఇవ్వనున్న ఆస్ట్రేలియా వంటి జట్టుకు కోహ్లీ ఈ వెర్షన్ ప్రమాదకరమని చెప్పారు. ఫ్యాబ్ ఫోర్ రేసులో కోహ్లీ సంఖ్య తగ్గడాన్ని అభిమానులు, నిపుణులు ఎత్తి చూపారు. 2019 నుండి స్టార్ బ్యాటర్ ఫార్మాట్లో కేవలం రెండు సెంచరీలు మాత్రమే చేశాడు.

"విరాట్ కోహ్లీ ఏ దశలో ఉన్నాడంటే అతను భారత్కు ఎట్టి పరిస్థుతుల్లో గెలిపించాలనే దశలో ఉన్నాడు ఇతర జట్లకు ఇది ప్రమాదకరమైన దశ అని నేను భావిస్తున్నాను, ఎందుకంటే అతను సంఖ్యలపై దృష్టి పెట్టకుండా అలా చేస్తే, పెద్ద స్కోర్లు ఆస్ట్రేలియాలో ఒక టెంపోను పట్టుకోవడం చాలా ముఖ్యం, కోహ్లీ ఆ సమయంలో 30 నుండి 60 ఓవర్ల వరకు ఎదురుదాడి చేయడం చాలా ముఖ్యం.. పరుగులతో అతను ఎదురుదాడి చేయవచ్చు" అని మైక్ హెస్సన్ అని పేర్కొన్నారు. "విరాట్ బంగ్లాదేశ్పై పెద్ద స్కోర్లు రాకపోయినా, అతను బాగా ఆడుతున్నట్లు, మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపించాడు. న్యూజిలాండ్తో ఆడిన తర్వాత, ఆస్ట్రేలియాతో ఆడడం వల్ల అతనికి పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి" అని చెప్పుకొచ్చారు. విరాట్తో ఆసిస్ ముప్పు ఉందని ఆయన హెచ్చరించాడు. విరాట్కి ఆటపై పూర్తి అవగాహన ఉండడంతో..ఎక్కడ ఎప్పుడు ఆడాలో అతనికి తెలుసాన్నారు. భారత్ యువ క్రికెటర్ల కన్నా విరాట్తో ఆసీస్కు ముప్పు ఉందన్నారు.

## బంగ్లాదేశ్ హెడ్ కోచ్‌పై వేటు




బంగ్లాదేశ్ హెడ్ కోచ్ చండికా హతురసింఘపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) వేటు వేసింది. కాంట్రాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా అతనితో చేసుకున్న ఒప్పందాన్ని మంగళవారం రద్దు చేసింది. హతురసింఘను తొలగించడానికి గల కారణాలను బీసీబీ ప్రెసిడెంట్ ఫరూక్ అహ్మద్ వెల్లడించాడు. 'ఓ ఆటగాడిపై దాడి చేశాడు. అలాగే, ఒప్పందంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సెలవులు తీసుకున్నాడు.' అని చెప్పాడు. భారత్ పర్యటన ముగిసిన వెంటనే హతురసింఘపై వేటు వేయడం గమనార్హం. భారత గడ్డపై బంగ్లా జట్టు టెస్టు, టీ20 సిరీస్లను కోల్పోయిన విషయం తెలిసిందే. బంగ్లా జట్టుకు తాత్కాలిక హెడ్ కోచ్గా వెస్టిండీస్ మాజీ క్రికెటర్ ఫిల్ సిమ్మన్స్ను బీసీబీ నియమించింది. వచ్చే ఏడాది జరిగే చాంపియన్స్ ట్రోఫీ వరకు అతను ఆ బాధ్యతలో ఉంటాడు. సిమ్మన్స్ గతంలో జింబాబ్వే, అఫ్గానిస్తాన్, వెస్టిండీస్ జట్లకు కోచ్గా వ్యవహరించాడు. ఈ నెలలో సౌతాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్తో సిమ్మన్స్ బాధ్యతలు చేపట్టనున్నాడు.

## ముంబయి ఇండియన్‌లో చేరిన

# భారత మాజీ కోచ్




గత ఐపీఎల్ సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన ముంబయి ఇండియన్స్ వచ్చే సీజన్ కోసం ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా కోచింగ్ బృందంలో మార్పులు చేస్తోంది. మొన్నటివరకు హెడ్ కోచ్గా ఉన్న మార్క్ బౌచర్ను తొలగించి తిరిగి మహేల జయవర్ధెనెకు ఆ బాధ్యతలు అప్పగించింది. తాజాగా టీమ్ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మంబ్రే ను కోచింగ్ బృందంలోకి తీసుకుంది. ప్రస్తుతం బౌలింగ్ కోచ్గా ఉన్న లసిత్ మలింగతో కలిసి మంబ్రే పనిచేయనున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ముంబయి ఇండియన్స్ సామాజిక మాధ్యమాల్లో బుధవారం ప్రకటించింది. పరాస్ గతంలోనూ ముంబయి ఇండియన్స్ కోచింగ్ బృందంలో భాగంగా ఉన్నాడు. టీమ్ఇండియా 2024 టీ20 ప్రపంచ కప్ సాధించిన సంగతి తెలిసిందే. అప్పుడు భారత జట్టుకు మంబ్రే బౌలింగ్ కోచ్గా పని చేశాడు.

### ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు సంపాదించుకున్న

# భారత మాజీ స్పిన్నర్

**ముగ్గురు దిగ్గజ ఆటగాళ్లకు ఐసీసీ గొప్ప సన్మానం**

**ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్లో చోటు దక్కించుకున్న ఏబీ డివిలియర్స్**

**ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలిస్టర్ కుక్.. భారత మాజీ స్పిన్నర్ నీతూ డేవిడ్.**



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం ముగ్గురు దిగ్గజ ఆటగాళ్లకు గొప్ప సన్మానం చేసింది. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్లో దక్షిణాఫ్రికా మాజీ వికెట్ కీపర్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలిస్టర్ కుక్, భారత మాజీ స్పిన్నర్ నీతూ డేవిడ్లు చోటు దక్కించుకున్నారు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, డయానా ఎడుల్జీ, వీరేంద్ర సెహ్వాగ్ల పేర్లతో కూడిన హాల్ ఆఫ్ ఫేమ్లో ఇండియాకు చెందిన చాలా మంది ఆటగాళ్లు ఉన్నారు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ 2009 జనవరిలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రారంభించారు. అప్పటి నుండి చాలా మంది గొప్ప ఆటగాళ్లను గౌరవించారు.

డివిలియర్స్ కెరీర్లో 114 టెస్ట్ మ్యాచ్లలో 8,765 పరుగులు.. 228 వన్డేలలో 9,577 పరుగులు, 78 టీ20 అంతర్జాతీయ మ్యాచ్లలో 1,672 పరుగులు చేశాడు. 463 క్యాచ్లు పట్టగా, 17 స్టంపింగ్స్ చేశాడు. డివిలియర్స్ 2018లో అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. అలిస్టర్ కుక్ 2006 నుండి 2018 వరకు అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. అతను 161 టెస్టులు, 92 వన్డేలు, 4 టీ20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. టెస్టుల్లో 12,472, వన్డేల్లో 3,204, టీ20ల్లో 61 పరుగులు చేశాడు. 38 అంతర్జాతీయ సెంచరీలతో పాటు, 76 హాఫ్ సెంచరీలు చేశాడు. టీమిండియా ఉమెన్స్ క్రికెటర్ నీతూ డేవిడ్ 10 టెస్టుల్లో 41 వికెట్లు తీయగా, 97 వన్డేల్లో 141 వికెట్లు పడగొట్టింది. 2006లో భారత మహిళల క్రికెట్ జట్టు తరపున ఆమె తన చివరి మ్యాచ్ ఆడింది.

ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్లోకి అడుగుపెట్టిన తర్వాత నీతూ మాట్లాడుతూ.. ఈ జాబితాలో చేరడం నిజంగా గౌరవంగా భావిస్తున్నానని తెలిపింది. ఈ స్థాయికి చేరుకోవడం తనకు చాలా ప్రత్యేకమైన ప్రయాణం అని చెప్పింది. అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆటగాళ్లతో పాటు హాల్ ఆఫ్ ఫేమర్గా చేర్చబడటం వినయంగా ఉందన్నారు. ఈ ప్రత్యేకమైన క్లబ్లో భాగమైనందుకు సంతోషిస్తున్నానని తెలిపింది.

# ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల




**తాజా ర్యాంకింక్స్‌తో 'స్పెషల్-20' క్లబ్‌లోకి చేరిన జో రూట్**

**ఈ జాబితాలో ఇప్పటికే భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ**

**932 పాయింట్లతో 20వ స్థానంలో ఉన్న జో రూట్.**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం ఆటగాళ్ల తాజా ర్యాంకింగ్స్ను విడుదల చేసింది. ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్మెన్ జో రూట్.. తాజాగా ఐసీసీ ర్యాంకింగ్స్లో 'స్పెషల్-20' క్లబ్లోకి చేరాడు. ఈ జాబితాలో ఇప్పటికే భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఉన్నాడు. క్రికెట్ చరిత్రలో 20 మంది మెన్ బ్యాట్స్మెన్ సాధించిన కెరీర్ బెస్ట్ టెస్ట్ రేటింగ్ల జాబితాలో రూట్ చోటు దక్కించుకున్నాడు. ప్రస్తుతం జో రూట్ 932 పాయింట్లతో 20వ స్థానంలో ఉన్నాడు. రూట్ కెరీర్లో ఇదే అత్యుత్తమ టెస్ట్ రేటింగ్. కోహ్లీ 15వ స్థానంలో ఉండగా.. 937 పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా గ్రేట్ బ్యాట్స్మెన్ డాన్ బ్రాడ్మన్ 961 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

ఐసీసీ టెస్టు బ్యాట్స్మెన్ తాజా ర్యాంకింగ్స్లో రూట్ అగ్రస్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్తో జరిగిన తొలి టెస్టులో డబుల్ సెంచరీ సాధించాడు. ముల్తాన్లో 375 బంతుల్లో 17 ఫోర్ల సాయంతో 262 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. రూట్ టెస్టు కెరీర్లో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. డబుల్ సెంచరీ చేసిన తర్వాత రేటింగ్ పాయింట్లు పెరిగాయి. అంతకుముందు.. 923 పాయింట్లు ఉండేది. తాజా ర్యాంకింగ్స్లో రూట్ 100 పాయింట్లకు పైగా చేరాయి. న్యూజిలాండ్కు చెందిన అనుభవజ్ఞుడైన బ్యాట్స్మెన్ కేన్ విలియమ్సన్ 829 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్కు చెందిన హ్యారీ బ్రూక్ కూడా 829 పాయింట్లతో ఉన్నాడు. ముల్తాన్లో బ్రూక్ ట్రిపుల్ సెంచరీ (317) సాధించి 11 స్థానాలు ఎగబాకాడు. కోహ్లీ (724 పాయింట్లు) ఏడో స్థానంలో ఉన్నాడు.

**20 మంది పురుష బ్యాట్స్మెన్ కెరీర్లో అత్యుత్తమ టెస్ట్ రేటింగ్లు**

961- డాన్ బ్రాడ్మాన్ (ఆస్ట్రేలియా)
947- స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా)
945- లెన్ హట్టన్ (ఇంగ్లండ్)
942- రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా)
942- జాక్ హాబ్స్ (ఇంగ్లండ్)
941- పీటర్ మే (ఇంగ్లండ్)
938- గ్యారీ సోబర్స్ (వెస్టిండీస్)
938- వివ్ రిచర్డ్స్ (వెస్టిండీస్)
938- క్లైడ్ వాల్కాట్ (వెస్టిండీస్)
938- కుమార్ సంగక్కర (శ్రీలంక)
937- మార్నస్ లాబుస్చాగ్నే (ఆస్ట్రేలియా)
937- విరాట్ కోహ్లీ (ఇండియా)
935- జాక్వెస్ కల్లిస్ (దక్షిణాఫ్రికా)
935- ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా)
935- మాథ్యూ హేడెన్ (ఆస్ట్రేలియా)
933- మహ్మద్ యూసుఫ్ (పాకిస్తాన్)
932- జో రూట్ (ఇంగ్లండ్)

# బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ

**మూడో స్థానంలో శుభ్మన్ గిల్ పాత్ర కీలకం**

**భారత మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్**

ఈ ఏడాది నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ మాట్లాడాడు. ఈ సిరీస్లో మూడో స్థానంలో శుభ్మన్ గిల్ కీలక ఆటగాడిగా మారనున్నాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఎప్పుడు బాగా ఆడినా.. మూడో స్థానంలో వచ్చిన బ్యాటర్ ప్రదర్శన ముఖ్యం. 2003-2004లో మూడో స్థానంలో వచ్చిన రాహుల్ ద్రవిడ్ అద్భుతంగా రాణించాడు. గత రెండు పర్యటనల్లో భారత్ బోర్డర్- గావస్కర్ ట్రోఫీని సాధించడంలో మూడో స్థానంలో వచ్చిన ఛతేశ్వర్ పుజారా కీలకపాత్ర పోషించాడు. కాబట్టి మూడో స్థానం ఎంతో కీలకమైనది. 2020- 2021లో భారత్,ఆస్ట్రేలియా పర్యటనలో ఓపెనర్గా వచ్చిన గిల్ ఆరు ఇన్నింగ్స్లో 259 పరుగులు చేశాడు. గబ్బా టెస్టులో భారత్, ఆస్ట్రేలియాపై గెలిచిన ప్రతిసారీ రిషభ్ పంత్ చేసిన 89 పరుగుల గురించే మాట్లాడుకుంటారు. కానీ శుభ్మన్ గిల్ ఓపెనర్గా వచ్చి 91 బంతుల్లో 92 పరుగులు చేశాడు. ఓపెనర్గా ఒత్తిడిలోనూ బ్యాటింగ్ చేయగలడని అతడికి తెలుసు.

ఇటీవల కాలంలో అతడి ఫామ్ని బట్టి చూస్తే అతడు కూడా ఒక సీనియర్ ఆటగాడిగా ప్రమోట్ అవుతున్నాడని తెలుస్తోంది. గిల్ ఆస్ట్రేలియాలో పర్యటించడం ఇది రెండోసారి. కాబట్టి అతడిపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. జట్టుకి మూడు, నాలుగు స్థానాలు వెన్నెముక లాంటివి. మూడో స్థానంలో బ్యాటింగ్కి వచ్చే గిల్ భారీ పరుగులు చేయాలనే ఆశిస్తాం. కాబట్టి గిల్ తొలి ఇన్నింగ్స్లో రాణించాల్సిన అవసరం ఉంది. ఆకాశ్ చోప్రా చెప్పినట్లుగా మొదటి ఇన్నింగ్స్లో చేసే పరుగులు కీలకం. విదేశీ జట్లు ఇక్కడికి పర్యటనకి వచ్చినప్పుడు వారు మొదటి ఇన్నింగ్స్లో పరుగులు చేయాలని కోరుకుంటారు. అలాగే భారత్ కూడా విదేశీ పర్యటనలో తొలి ఇన్నింగ్స్లో భారీగా పరుగులు సాధించాలి' అని చెప్పుకొచ్చాడు పార్థివ్ పటేల్. కాగా గిల్ ఇప్పటి వరకు తన కెరీర్లో 27 టెస్టులు ఆడాడు. దాంట్లో రెండో ఇన్నింగ్స్లోనే మెరుగ్గా రాణించాడు. మొదటి ఇన్నింగ్స్లో 27 నాక్స్ ఆడిన గిల్ 783 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్లో 23 మ్యాచ్లో 873 పరుగులు చేశాడు.



# సూర్య సినిమా

## 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 20న ట్రైలర్ లాంచ్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించడానికి రెడీగా వున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. మేకర్స్ 'మెకానిక్ రాకీ' ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్‌తో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన మొదటి రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

## వరల్డ్ వైడ్‌గా 18న ఇద్దరు



యాక్షన్ కింగ్ అర్జున్, జె డి చక్రవర్తి కాంబినేషన్లో డి. ఎస్. రెడ్డి సమర్పణలో ఎఫ్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్ పై మహమ్మద్ ఫర్హీన్ ఫాతిమ నిర్మాతగా ఎస్ ఎస్ సమీర్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇద్దరు. ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ ప్రెస్‌మీట్ నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతాని రామకృష్ణ గౌడ్, టి. ప్రసన్నకుమార్, జె వి ఆర్ పాల్గొన్నారు. ఈ సినిమా ఈనెల 18న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మరియు దర్శకుడు సమీర్ మాట్లాడుతూ : ఈ కార్యక్రమానికి విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్‌కి, రామకృష్ణ గౌడ్‌కి, జేవిఆర్‌కి, రవికి, డిఎస్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి మంచి లొకేషన్స్‌లో హై క్వాలిటీలో చేసాము. అర్జున్, చక్రవర్తి పోటీ పడుతూ నటించారు. హీరోయిన్స్‌గా రాధిక కుమారస్వామి, సోనీ ఇద్దరూ చాలా బాగా నటించారు. కళాతపస్వి కె. విశ్వనాథ్ కి ఇది చివరి సినిమా. కె. విశ్వనాథ్ ఇష్టంగా చేసిన సినిమా ఇది. అంతేకాకుండా ఒక పాటలో స్టెప్స్ కూడా వేశారు. ఈనెల 18న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా అందరూ ఆద రించి పెద్ద సక్సెస్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## 'అఖండ 2 తాండవం' ఘనంగా ప్రారంభం



ఇండియన్ సినిమాలో మోస్ట్ క్రేజీయస్ట్ కాంబినేషన్- గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను -సింహ, లెజెండ్, అఖండతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న తర్వాత నాల్గవసారి కలిసి పని చేయనున్నారు. వీరి కాంబినేషన్ లో వచ్చిన ప్రతి చిత్రం అంచనాలను మించింది, నందమూరి బాలకృష్ణకి బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా వారి గత చిత్రం 'అఖండ' చాలా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. హిందీ డబ్బింగ్ వెర్షన్ ఉత్తరాది ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందింది. ఎం తేజస్విని నందమూరి సమర్పకురాలిగా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించనున్న న్యూ మూవీ బాలయ్య,బోయపాటి4 అఖండ చిత్రానికి సీక్వెల్, దీనికి అఖండ2 అని టైటిల్ పెట్టారు. ఇది బాలకృష్ణ, బోయపాటి ఇద్దరికీ మేడిన్ పాన్ ఇండియా మూవీ. అద్భుతంగా డిజైన్ చేసిన టైటిల్ పోస్టర్ డివైన్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంది. టైటిల్ ఫాంట్ స్ఫటిక లింగం, ఒక శివ లింగాన్ని కలిగి ఉంది, ఇది డివైన్ ఇంపార్టెన్స్‌ని సూచిస్తుంది. టైటిల్‌తో పాటు పవర్ ఫుల్ క్యాప్షన్- తాండవం, రెండు దమరుకంలు చుట్టుముట్టబడి, శివ నృత్యాన్ని సూచిస్తున్నాయి. బ్యాక్ డ్రాప్‌లో హిమాలయాలు భక్తి వాతావరణాన్ని ఎలివేట్ చేస్తున్నాయి. టైటిల్ పోస్టర్ సీక్వెల్ మరపురాని గూస్‌బంప్- మూమెంట్స్‌తో ఎపిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తోందని సూచిస్తుంది. మొత్తం కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో అఖండ2 ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తం షాట్‌కు తేజస్విని కెమెరా స్విచాన్ చేయగా, బ్రాహ్మణి క్లాప్ కొట్టారు. ముహూర్తం షాటకు బాలకృష్ణ పవర్ ఫుల్ డైలాగ్ చెప్పారు. అఖండలో హీరోయిన్‌గా నటించిన ప్రగ్యా జైస్వాల్ ఈ సీక్వెల్‌లో పార్ట్ అయ్యారు, గ్రాండ్ లాంచ్ వేడుకకు హాజరయ్యారు.

## ఘనంగా "వీక్షణం" ప్రీ రిలీజ్



రామ్ కార్తీక్, కశ్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "వీక్షణం". ఈ చిత్రాన్ని పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై పి. పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి నిర్మిస్తున్నారు. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు మనోజ్ పల్లేటి రూపొందిస్తున్నారు. "వీక్షణం" సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ రామా నాయుడు స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ - వీక్షణం వంటి ఒక బ్యూటిఫుల్ స్క్రిప్ట్ నాకు ఇచ్చిన మా డైరెక్టర్ మనోజ్‌కి థ్యాంక్స్ చెబుతున్నాం. మా సినిమా మిస్టరీ థ్రిల్లర్ జానర్ లో సరికొత్తగా ఉంటూ ఆకట్టుకుంటుంది. మనం రకరకాల జానర్ మూవీస్ ఇష్టపడుతుంటాం. కానీ థ్రిల్లర్ మూవీస్ అంటే అందరికీ ఇష్టమే. అలా మీ అందరికీ నచ్చే మంచి థ్రిల్లర్ మూవీ వీక్షణం. ఈ సినిమాకు పనిచేసి ప్రతి డిపార్ట్ మెంట్, ప్రతి టీమ్ మెంబర్ ఎంతో ప్యాషన్ తో వర్క్ చేశారు. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్..ఇలా టెక్నికల్ గా మా మూవీ చాలా క్వాలిటీగా ఉంటుంది. ఈ శుక్రవారం వీక్షణం సినిమాతో మీ ముందుకు వస్తున్నాం. థియేటర్స్‌లో మా సినిమా చూసి ఎలా ఉందో చెబుతారని కోరుకుంటున్నా అన్నారు.



## 'పొట్టేల్' మ్యూజికల్ గా న్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోతూ?రి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. 'పొట్టేల్' అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'పొట్టేల్' జర్నీ ఎలా స్టార్ట్ అయింది ?**

డైరెక్టర్ సాహిత్ తో ఇంతకుముందు సవారి అనే సినిమా చేశాను. అందులో పాటలు మంచి హిట్ అయ్యాయి. సినిమా కూడా బాగానే రీచ్ అయింది. సాహిత్ చాలా కొత్త థాట్స్ తో వస్తాడు. పొట్టేల్ కథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. కళ్లెంబట నీళ్లు వచ్చాయి. పిల్లల చదువు కోసం పేరెంట్స్ ఎంత స్ట్రగుల్ అయినా పడాలి అనే మంచి పర్పస్ ఈ సినిమాలో ఉంది. విలేజ్ బ్యాక్ డ్రాప్లో ఈ కథ ప్రేక్షకులు మనసుల్ని హత్తుకునేలా ఉంటుంది.

**ఇందులో మ్యూజిక్ ఇంపార్టెన్స్ ఎంతలా ఉంటుంది?**

రూరల్ బ్యాక్ డ్రాప్‌లో అంబాజీపేట లాంటి సినిమాలు చేశాను. కానీ 'పొట్టేల్' డిఫరెంట్. ఏదో సినిమాకి రీ రికార్డింగ్ చేసినట్లు ఉండదు. సిచువేషన్ నుంచి మ్యూజిక్ క్రియేట్ అవుతున్నట్లుగా ఉంటుంది, ఈ సినిమాని చాలా నేచురల్ గా తీశారు. ఆ నేచురల్ ప్రాసెస్‌ని పట్టుకుని మ్యూజిక్ చేయడానికి నాకు కూడా కొంత సమయం పట్టింది. డీఫాల్ట్ టెంప్లెట్ ఉండే మ్యూజిక్ ని ఇందులో చేయలేదు. నిజానికి ఎలాంటి సౌండింగ్ చేయాలా అనేది కొంచెం వెతుక్కోవాల్సి వచ్చింది. ఒకసారి సెట్ అయిన తర్వాత ఆర్ఆర్, సాంగ్స్ అద్భుతంగా వచ్చాయి. ఇప్పటికే సాంగ్స్‌కి చాలా సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులోని పాటలు మూవీ తో పాటు ఇంకా రీచ్ అవుతాయి. ఇందులో లిరిక్స్ సింగిల్ కార్డ్ కాసర్ల శ్యామ్ గారు రాశారు. దాన్ని రూరల్ గా కాకుండా కొంచెం వెస్ట్రన్ స్టైల్ లో చేయడం జరిగింది. అలాంటి ప్రయోగం చేసే అవకాశం కూడా డైరెక్టర్ గారు ఇచ్చారు. చాలా సపోర్ట్ చేశారు.

**మీ సినిమాల్లో ఎక్కువ లిరికల్ ఇంపార్టెన్స్ ఉంటుంది కదా?**

నా సాంగ్స్‌లో లిరిక్స్ బాగా వినపడతాయని దాదాపు లిరిక్ రైటర్స్ అందరూ నాతో ఈ మాట చెప్పారు. ట్యూన్స్ లో కూడా లిరిక్స్ చాలా చక్కగా కూర్చుంటాయి. నేనొక డమ్మి లిరిక్ అనుకునే ట్యూన్ చేసుకుంటాను. నేను ఎలాంటి హుక్ లైన్స్ అనుకుంటున్నానో రైటర్స్‌కి ఈజీగా తెలుస్తుంది. దీంతో రైటర్ కి కూడా వర్క్ ఈజీ అవుతుంది. నా సాంగ్స్‌లో ఎక్కువగా లిరికల్ స్కోప్ ఉంటుంది. లిరిక్ రైటర్స్ కూడా అంత అద్భుతంగా రాయడం, సింగర్స్ అద్భుతంగా పాడడం వలన పాటలు ఇంత చక్కగా రీచ్ అవుతున్నాయని భావిస్తాను.

## ఉన్ని ముకుందన్ మార్కో టీజర్

'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'ఖిలాడీ' 'యశోద', మాలికాపురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ఇప్పుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మార్కో . మైఖేల్, ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ జానర్‌లో రానున్న ఈ మూవీ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపు కుంటుంది. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన మోషన్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ విడు దల చేసింది, అలాగే ఉన్ని ముకుందన్ పుట్టినరోజు



సందర్భంగా ఈ మూవీ నుండి సరికొత్త లుక్ సోషల్ మీడియాలో విడుదల చేశారు ఈ లుక్ చాలా డిఫరెంట్‌గా స్టన్నింగ్‌గా ఉందని కామెం ట్స్ వస్తున్నాయి. లేటెస్ట్‌గా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. టీజర్ చూస్తుంటే స్టన్నింగ్‌గా అనిపిస్తోంది. యాక్షన్ తో కూడిన సినిమాగా మార్కో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలుస్తోంది. ఈ హై బడ్జెట్ యాక్షన్ మూవీని క్యూబ్స్ ఎంటర్‌టైనర్ బ్యానర్‌పై షరీఫ్ మహ్మద్ అబ్దుల్ గదాఫ్ నిర్మిస్తుండగా.. ప్రేమమ్ సినిమా హీరో నివిన్ పాలీ ఈ మూవీలో కీ రోల్ ప్లే చేస్తున్నారు.

## శర్వా38వ చిత్రం కోసం 15 ఎకరాల్లో సెట్

చార్మింగ్ స్టార్ శర్వా ఇటీవలే తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చశర్వా38ని అనౌన్స్ చేశారు. బ్లాక్ బస్టర్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను అందించే డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని ప్రతిష్టాత్మక శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ ప్రొడక్షన్ నెం. 15గా నిర్మించనున్నారు. హై ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్ తో రూపొందే ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. చశర్వా38 1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర



సరిహద్దులోని రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామా. చశర్వా38 టీం భూమి పూజతో సెట్ వర్క్‌ను ప్రారంభించింది. ఉత్తర తెలంగాణ స్వరూపాన్ని, వరల్డ్ , కల్చర్ ని రీక్రియేట్ చేసే మ్యాసీవ్ సెట్ ని హైదరాబాద్ సమీపంలోని 15 ఎకరాల విస్తీర్ణంలో హై బడ్జెట్ తో ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించారు. పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం నిర్మించిన ఈ మ్యసీవ్ సెట్ మన చరిత్రలోని ఇంపార్టెంట్ టైమ్స్ లోకి ఆడియన్స్ ని తీసుకువెళ్ళనుంది. ఈ సెట్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. శర్వా మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించనున్నారు. 60ల నాటి పాత్రను పోషించడానికి అద్భుతంగా మేక్‌ఓవర్ అవుతున్నారు.

## లైకా ప్రొడక్షన్స్‌పై మోహన్ లాల్ భారీ చిత్రం 'L2 ఎంపురాన్'



'లూసిఫర్' 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'L2 ఎంపురాన్' రాబోతోంది. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా రాబోతోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశన్నంటాయి. మోహన్‌లాల్ పుట్టిన రోజు సందర్భంగా "L2 ఎంపురాన్'లో ఖురేషి అబ్రమ్‌గా సూపర్‌స్టార్ లుక్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమార్ బర్త్ డే సందర్భంగా ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఖురేషి అబ్రమ్‌కు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీ రాజ్ సుకుమార్ కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన జయేద్ మసూద్ కారెక్టర్ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది.



## 'గగన మార్గన్' ఫస్ట్ లుక్

నటుడిగా, దర్శకుడిగా, లిరిసిస్ట్‌గా, సంగీత దర్శకుడిగా తన సత్తాను చాటుకు న్నారు విజయ్ ఆంటోని. మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోనీ డిటెక్టివ్ ఫిక్షన్ ప్రపంచంలోకి అందరినీ తీసుకెళ్లేందుకు గ్రిప్పింగ్ మర్డర్ మిస్టరీ-క్రైమ్ థ్రిల్లర్‌తో రాబోతున్నారు. విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోని సగర్వంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ టైటిల్‌ను తాజాగా రివీల్ చేశారు. 'గగన మార్గన్' అంటూ రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విజయ్ ఆంటోని రెండు రకాలుగా కనిపించారు. గాయపడి ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన విజయ్ లుక్ కొత్తగా ఉంటే.. నీటి అడుగు బాగాన ఉన్న వ్యక్తి పోస్టర్ కూడా ఇందులో కనిపిస్తోంది. "అట్టకత్తి", "బీడ", "సూదు కవ్వం", "ఇంద్రు నేత్ర నాళై", "తేకడి", "ముండాసుపట్టి", "కదలుం కాదందు పోగుం", "ఏ1", "మాయవన్" వంటి చిత్రా లకు ఎడిటర్‌గా పేరు తెచ్చుకున్న లియో జాన్ పాల్.. 'గగన మార్గన్'తో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

## డిసెంబర్ 21న 'మ్యాజిక్'

ఒక వైపు భారీ సినిమాలను రూపొందిస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యభరిత చిత్రాలను అందిస్తూ ఘన విజయాలను సాధిస్తోంది ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమాను సితార రూపొం దిస్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో ఎందరో నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రంతో ప్రేక్షకులకు మరపురాని థియేట్రికల్ అనుభూతిని అందించడానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. 'మ్యాజిక్' చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. అనిరుధ్ పుట్టినరోజు సందర్భంగా, నిర్మాతలు చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 21, 2024న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఎంతో సృజనాత్మకంగా ఉంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044